

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా, అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 293 శుక్రవారం 23 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

ఉద్దేశపూర్వకంగా హింసకు
పాల్పడుతున్నారు

- ఎంత వరకైనా పోరాడదాం: జగన్
- వైసీపీ ముఖ్య నేతలతో ఆ పార్టీ అధినేత జగన్ భేటీ
- స్థానిక ఎన్నికలకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో చర్చ
- చంద్రబాబు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతోందని ఆరోపణ



అమరావతి

వైసీపీ అధినేత జగన్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరుగుతున్న హింస, అక్రమాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో ఈ భేటీ జరిగింది. చంద్రబాబు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతోందని ఆరోపించిన జగన్, ప్రజాస్వామ్య పరిరక్షణకు న్యాయపోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. "చంద్రబాబు వ్యవస్థీకృతంగా, ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతున్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నవారే హింసకు పాల్పడటం ఎక్కడా చూసి ఉండం. పోలీసులను వాడుకుని ఈ దారుణాలన్నీ చంద్రబాబు చేయిస్తున్నారు" - మిగతా3లో



2030 నాటికీ కాంగ్రెస్ గెలవలేదు

- కేజ్రీవాల్‌కు పంజాబ్‌లో పతనం తప్పదు
- దేశంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రతికూల రాజకీయాల కారణంగా ఆ పార్టీ 2030 నాటికీ ఎన్నికల్లో విజయం సాధించదు
- త్వరలో పంజాబ్‌లో జరిగే ఎన్నికల్లో ఆప్‌ప్రభుత్వాన్ని ప్రజలు తగిన సమాధానం ఇస్తారు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

సెమీకండక్టర్ల తయారీకి
ప్రత్యేక ప్రాధాన్యం



- పాత ఒప్పందాలను వేగవంతం చేయాలి: సీఎం చంద్రబాబు
- కాగితాలపై ఒప్పందాలు కాదు.. క్షేత్రస్థాయిలో పెట్టుబడులు రావాలి
- పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు
- సెమీకండక్టర్ల తయారీకి అనుకూల వ్యవస్థ అభివృద్ధి చేయాలి
- పోర్టులు, విమానాశ్రయాలు, రోడ్లు, రైల్వే కనెక్టివిటీకి ప్రాధాన్యం

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు గతంలో కుదు ర్చుకున్న ఒప్పందాలను వేగంగా కార్యరూపంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పెట్టుబడిదారులతో చేసుకున్న ఒప్పందాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, పరిశ్రమల స్థాపనకు దారితీయాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టుల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, ఉత్పత్తి ప్రారంభమయ్యే వరకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేసి, యువతకు ఉపాధి అవకాశాలను పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల ప్రతిపాదనలు, ఇప్పటికే కుదిరిన ఒప్పందాల అమలు, వివిధ రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి - మిగతా3లో

మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకోవడం గర్వంగా ఉంది

- ప్రధాని నరేంద్ర మోదీపై పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ప్రసంశల జల్లు
- ఆయన తన స్నేహితుడని చెప్పుకోడవం గర్వంగా ఉందని తెలిపారు.
- వాణిజ్యం, రక్షణ, సాంకేతికత సహా కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించడమే లక్ష్యంగా ఇరువురు నేతలు చర్చలు
- భారత్ వంటి శక్తివంతమైన దేశానికి నాయకత్వం వహిస్తున్న మోదీని నా స్నేహితుడిగా పిలుచుకోవడం గర్వకారణం





ఈ పాపంలో ఎందుకు భాగమయ్యారు

- విరాళాల చోరీపై మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ ఆరోపణలు
- రామాలయ విరాళాల చోరీ జరిగి ఇన్ని రోజులు గడిచినా ఆ విషయంపై మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు
- కోట్ల మందినుంచి సేకరించిన వేలకోట్ల రూపాయల విరాళాలు లూటీ అయ్యాయి
- కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్
- విచారణ నివేదికను ఎందుకు బహిర్గతం చేయలేదు



మంత్రులు, ఎమ్మెల్యేల కార్లకు ధరల పరిమితి

- తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం
- తమిళనాడులో మంత్రులు, ఎమ్మెల్యేల అధికారిక వాహనాలపై ధరల పరిమితి
- మంత్రులకు రూ. 26 లక్షలు, ఎమ్మెల్యేలకు రూ. 15 లక్షలుగా గరిష్ఠ ధర
- పదవి కోల్పోతే వాహనాలను ప్రభుత్వానికి తిరిగి అప్పగించాలన్న నిబంధన
- ప్రభుత్వ ఈ-మార్కెట్‌ప్లేస్ పోర్టల్ ద్వారానే కొనుగోలు చేయాలన్న ప్రభుత్వం
- ఏటా వాహనాల కొనుగోలు ధరల పరిమితిపై 5 శాతం పెంపునకు అవకాశం

మున్సిపల్ ఎన్నికల
రీ షెడ్యూల్



- ఏపీలో 100 పట్టణ స్థానిక సంస్థలకు నవంబరు 1న ఎన్నికలు..
- సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈసీ నిర్ణయం
- ఆంధ్రప్రదేశ్‌లో 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల
- నవంబర్ 1న పోలింగ్, 3వ తేదీన ఓట్ల లెక్కింపు
- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం నిర్ణయం
- కడప, తిరుపతి సహా నాలుగు చోట్ల తిరిగి నామినేషన్లకు అవకాశం



మచ్చర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయండి

- ప్రధాని మోదీకి నెతన్యాహు ఆహ్వానం
- ప్రధాని మోదీతో ఫోన్‌లో ఇజ్రాయెల్ ప్రధాని మాట్లాడారు
- కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో కలిసి స్వాతంత్ర్య వేడుకల్లో జ్యోతిని వెలిగించాలని కోరారు.

ఏపీలో పరిషత్ నామినేషన్ల వేళ
రణరంగం



- పలుచోట్ల ఘర్షణలు, గాల్లోకి కాల్పులు
- ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్లు
- కడప జిల్లా నందలూరులో టీడీపీ వర్గాల మధ్య రాళ్లదాడి, గాల్లోకి కాల్పులు
- కనిగిరి, యర్రగొండపాలెంలో వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఘర్షణ
- శాంతిభద్రతల దృష్ట్యా కడపలో పలువురు వైసీపీ నేతల అరెస్ట్
- ఘర్షణల్లో వాహనాలకు నిప్పు, పలుచోట్ల పోలీసుల లాఠీఛార్జ్

అమరావతి

రాష్ట్రంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ హింసాత్మకంగా మారింది. గురువారం పలు జిల్లాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఘర్షణలు చోటుచేసుకోగా, మరికొన్ని చోట్ల అంతర్గత వర్గపోరు భగ్గుమంది. రాళ్ల దాడులు, వాహనాలకు నిప్పు పెట్టడం, గాల్లోకి కాల్పులు జరపడంతో పలు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వివరాల్లోకి వెళితే, కడప జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని నందలూరులో పరిస్థితి అదుపుతప్పింది. టీడీపీలోని రెండు - మిగతా3లో

ఆర్థిక సంక్షోభంలో అండగా నిలిచారు

- భారత్‌కు శ్రీలంక మంత్రి ధన్యవాదాలు
- ఆర్థిక సంక్షోభంలో ఆదుకున్న భారత్‌కు శ్రీలంక మంత్రి కృతజ్ఞతలు
- 2022 నాటి కష్టాల నుంచి పూర్తిగా బయటపడ్డామని వెల్లడి
- భవిష్యత్తులో రుణాల చెల్లింపుపై ఎలాంటి రిస్క్ లేదని ధీమా
- వృద్ధి కోసం 1990ల నాటి భారత సంస్కరణలను ఆదర్శంగా తీసుకుంటామని ప్రకటన
- నిలిచిపోయిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను తిరిగి ప్రారంభిస్తున్నామని వెల్లడి



సెమీకండక్టర్ల తయారీకి ప్రత్యేక ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి 22వ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, ఇంధనం, పర్యాటకం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర కీలక రంగాలకు సంబంధించిన పెట్టుబడి ప్రతిపాదనలను సమీక్షించారు. గతంలో కుదిరిన ఒప్పందాల ప్రస్తుత పరిస్థితి, ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై అధికారులతో చర్చించారు.

714 ఒప్పందాల్లో 519 ప్రాజెక్టులపై కార్యాచరణ

గత ప్రభుత్వ హయాంలో కుదుర్చుకున్న 714 ఒప్పందాలకు సంబంధించి 519 ప్రాజెక్టులపై కార్యాచరణ ప్రారంభమైనట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ వివరాలపై స్పందించిన చంద్రబాబు, ప్రాజెక్టులు ప్రారంభ దశలోనే నిలిచిపోకుండా తదుపరి చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. పెట్టుబడిదారులకు అవసరమైన అనుమతులు, మౌలిక సదుపాయాలు, ఇతర సహకారాన్ని నిర్ణీత సమయం లో అందించాలని స్పష్టం చేశారు. ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలు రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశిం చారు. ప్రతి ప్రాజెక్టు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, పెట్టుబడుల అమలుకు అడ్డంకిగా ఉన్న అంశాలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. పెట్టుబడుల ప్రకటనలకు, వాస్తవంగా ఏర్పాటయ్యే పరిశ్రమలకు మధ్య అంతరం తగ్గేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

సెమీకండక్టర్ల తయారీకి ప్రత్యేక ప్రాధాన్యం

భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా కీలకంగా మారనున్న సెమీకండక్టర్ల తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ రంగానికి అవసరమైన పారిశ్రామిక వ్యవస్థను అభివృద్ధి చేయడంతో పాటు, అనుబంధ పరిశ్రమలు, సాంకేతిక నైపుణ్యాలు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని తెలిపారు. సెమీకండక్టర్ల తయారీ రంగం అభివృద్ధి చెందితే ఎలక్ట్రానిక్స్, సాంకేతిక పరిశ్రమలు, అనుబంధ సేవలకు కొత్త అవకాశాలు ఏర్పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని అధికారులకు సూచించారు. దేశీయ, అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించేలా పారిశ్రామిక విధానాలు, మౌలిక సదుపాయాలు, అనుమతుల ప్రక్రియలను సమర్థంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం

రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే రవాణా, సరకు రవాణా, పారిశ్రామిక అనుసంధాన సదుపాయాలు మెరుగుపడాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. పోర్టులు, విమానాశ్రయాలు,



రహదారులు, రైల్వే కనెక్టివిటీని అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాలను అనుసంధానించాలని సూచించారు. పరిశ్రమలకు అవసర మైన ముడిసరుకు సరఫరా, ఉత్పత్తుల రవాణా, మార్కెట్లకు చేరుకోవడం వంటి అంశాల్లో మెరుగైన కనెక్టివిటీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పారిశ్రామిక కారిడార్లు, రవాణా మార్గాలు సమర్థంగా అనుసంధానమైతే పెట్టుబడిదారులకు వ్యయాలు తగ్గడంతో పాటు వ్యాపార కార్యకలాపాలు వేగవంతమయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

అన్ని రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం

పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో పరిశ్రమలు, ఇంధనం, పర్యాటకం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించారు. రాష్ట్రానికి విభిన్న రంగాల్లో పెట్టుబడులు తీసుకురావడం ద్వారా ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడంతో పాటు ఉపాధి అవకాశాలను పెంచవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. పర్యాటక రంగంలో కొత్త ప్రాజెక్టులు, ఐటీ రంగంలో విస్తరణ, ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక వనరులకు విలువ పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తుల ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటైతే రైతులకు మార్కెట్ అవకాశాలు మెరుగుపడటంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెరిగే వీలుంది.

పెట్టుబడిదారులకు శాఖల సమన్వయంతో సహకారం

పెట్టుబడుల ప్రతిపాదనలు కార్యరూపం దాల్చేందుకు వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అవసరమని సీఎం స్పష్టం చేశారు. అనుమతుల మంజూరు, భూముల కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో అనవసర జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో సమస్యలు ఎదురైతే వాటిని వెంటనే గుర్తించి పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలన్నారు.

ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, పి. నారాయణ, కందుల దుర్గేశ్ వర్చువల్ విధానంలో హాజరయ్యారు. సంబంధిత శాఖల అధికారులు పెట్టుబడి ప్రతిపాదనలు, ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించిన అంశాలను సమావేశంలో వివరించారు.

పెట్టుబడులే అభివృద్ధికి చోదకశక్తి

రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు ఏర్పాటవడం, ఇప్పటికే ఉన్న ప్రాజెక్టులు విస్తరించడం ద్వారా ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది. పెట్టుబడులు పెరిగితే ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు ఏర్పడటంతో పాటు స్థానిక వ్యాపారాలు, సేవారంగాలకు ప్రయోజనం కలిగే అవకాశం ఉంది. గతంలో కుదిరిన ఒప్పందాలను వేగంగా అమలు చేయడం, కొత్త పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పిస్తూ, ప్రాజెక్టులను ఉత్పత్తి దశకు చేర్చడమే లక్ష్యంగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

ఏపీలో పరిషత్ నామినేషన్ల వేళ రణరంగం..

-మొదటిపేజీ తరువాయి

వర్గాలు తమ అభ్యర్థులే నామినేషన్ వేయాలని పట్టుబట్టడంతో వివాదం చెలరేగింది. టీడీపీ అధికార ప్రతినిధి బాలసుబ్రమణ్యం, మరో నేత విజయసాగర్ వర్గీయుల మధ్య మొదలైన వాగ్వాదం తీవ్ర ఘర్షణకు, రాళ్ల దాడికి దారితీసింది. ఈ ఘటనలో ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. ఆగ్రహంతో ఓ కారుకు నిప్పు పెట్టారు. ఈ క్రమంలో బాలసుబ్రమణ్యం గాల్లోకి ఐదు రౌండ్లు కాల్పులు జరపడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు లాఠీఛార్జ్ చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. మరోవైపు, మార్కాపురం జిల్లా కనిగిరిలో నామినేషన్ల కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ఇద్దరినే అనుమతిస్తామని పోలీసులు స్పష్టం చేయడంతో వైసీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. పోలీసులతో వాగ్వాదానికి దిగి, వారిపై దాడికి యత్నించడంతో అక్కడ టెన్షన్ వాతావరణం ఏర్పడింది. యర్రగొండపాలెంలోనూ టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య తోపులాట జరగగా, పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ఇక కడప జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వైసీపీ అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ మంత్రి అంజాద్ బాషా, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి సహా పలువురు ముఖ్య నేతలను అరెస్ట్ చేసి అట్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్టేషన్‌కు చేరుకోవడంతో అక్కడ కూడా ఉద్రిక్తత నెలకొంది.

మున్సిపల్ ఎన్నికల లీషెడ్యూల్..

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 100 పట్టణ స్థానిక సంస్థలకు నవంబర్ 1న పోలింగ్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా గురువారం ఓ ప్రకటనలో వెల్లడించారు. నవంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తామని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఈ షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. ఇటీవల నామినేషన్ల పర్వంలో వివాదాలు తలెత్తిన నేపథ్యంలో కడప, తిరుపతి కార్పొరేషన్లతో పాటు రాజంపేట, మైదుకూరు మున్సిపాలిటీలలోని కొన్ని వార్డులకు సంబంధించి తిరిగి నామినేషన్లు స్వీకరించాలని ఈసీ నిర్ణయించింది. ఈ నాలుగు పట్టణాల పరిధిలో అక్టోబర్ 23, 24 తేదీల్లో మళ్లీ నామినేషన్లు స్వీకరించనున్నట్లు పునేఠా తెలిపారు. అక్టోబర్ 25న నామినేషన్ల పరిశీలన పూర్తి చేసి, అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారని వివరించారు. తిరిగి నామినేషన్లకు అవకాశం కల్పించిన వార్డుల వివరాలను కూడా ఈసీ వెల్లడించింది. దీని ప్రకారం కడప కార్పొరేషన్‌లో 11 వార్డులు, తిరుపతి కార్పొరేషన్‌లో 18 వార్డులు, రాజంపేట మున్సిపాలిటీలో 11 వార్డులు, మైదుకూరు మున్సిపాలిటీలో 32 వార్డులకు ఈ ప్రక్రియ వర్తించనుంది. ఈ షెడ్యూల్ విడుదలతో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతున్నారు.

-మొదటిపేజీ తరువాయి

అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినా క్షేత్రస్థాయిలో పరిస్థితి మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు ధైర్యం ప్రదర్శిస్తున్నారని జగన్ ప్రశంసించారు. "క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఘటనలపై ఆధారాల సేకరణ చాలా అవసరం. పటిష్ఠ ఆధారాలను కోర్టుల ముందు ఉంచడం ద్వారా న్యాయపోరాటం చేద్దాం. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎందాకైనా పోరాటం చేద్దాం" అని జగన్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.

యాంటీ బీజేపీ స్టాండ్ తో వైసీపీ

విశాఖపట్టణం : వైసీపీ వచ్చే పార్లమెంటు సమావేశాల్లో గళం విప్పనుందని తెలుస్తోంది. వైసీపీ ధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు కొంత కలకలం రేపుతున్నాయి. తాము కేంద్ర ఎన్నికల కమిషన్ నియామకంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు మద్దతిచ్చి తప్పు చేశామని జగన్ చెప్పడాన్ని బట్టి ఇక ఢిల్లీపై పోరుకు జగన్ సిద్ధమయినట్లు కనిపిస్తుంది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్డీయే నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి గతంలో కొన్ని బిల్లుల విషయంలో మద్దతు ఇవ్వడంపై విచారం వ్యక్తం చేశారు. అయితే, ఆయన నేరుగా బీజేపీకి క్షమాపణలు చెప్పలేదు, కానీ కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామక బిల్లు-2023 విషయంలో నాడు ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి పెద్ద తప్పు చేశామని వ్యాఖ్యానించారు. దీంతో వైసీపీకి, బీజేపీకి ఇప్పుడు మరింత దూరం పెరిగిందని చెప్పొచ్చు. పార్టీ 2024 ఎన్నికలలో ఓటమి పాలయినా జగన్ పార్టీ బీజేపీలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి బిల్లుకు మద్దతిచ్చింది. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్నికల కమిషనర్ల నియామక సవరణ బిల్లుకు తాము మద్దతు ఇవ్వడం పొరపాటని జగన్ అభిప్రాయపడ్డారు. ఈ బిల్లు ద్వారా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ని నియామక కమిటీ నుంచి తొలగించి, ఆ స్థానంలో కేంద్ర మంత్రిని చేర్చారు. దీనికి వైఎస్సార్‌సీపీ మద్దతు ప్రకటించింది. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై, ఓటర్ల జాబితాల సవరణపై దేశవ్యాప్తంగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో జగన్ స్పందించారు. రాజ్యాంగబద్ధమైన సంస్థలపై ప్రజల్లో నమ్మకం కలగాలంటే మళ్లీ పాత నియామక పద్ధతినే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కమిటీలో ఉండేలా పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.తాము గతంలో కేంద్రానికి కేవలం అంశాల వారీగా మాత్రమే మద్దతు ఇచ్చామని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం కలిగించాల్సిన అవసరం ఉందని వైసీపీ నేతలు స్పష్టం చేస్తున్నారు.... అయితే జగన్ కాంగ్రెస్ నేతృత్వం వహిస్తున్న ఇండియా కూటమిలో భాగస్వామిగా మారతారని మాత్రం అనుకోవడానికి వీలులేదు. ఎందుకంటే కాంగ్రెస్ జగన్ కు ప్రధాన శత్రువు. అందుకే దానికి దూరంగా ఉండే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి. అలాగని బీజేపీకి కూడా దగ్గరయ్యే ఛాన్సులు లేవు. ప్రస్తుతం పార్లమెంటులో ఏదైనా కీలకమైన బిల్లుల విషయంలో జగన్ పార్టీ ఇటు మద్దతు, అటు వ్యతిరేకత తెలపకుండా వాకౌట్ చేసే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరొకవైపు తమిళనాడుకు చెందిన డీఎంకే పార్టీ బీజేపీ, కాంగ్రెస్ కు వ్యతిరేకంగా తృతీయ కూటమిని ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ఉంది. అందులో భాగంగా జగన్ తో డీఎంకే నేతలు సంప్రదింపులు జరిపితే కొంత వరకూ ఆ కూటమిలో చేరే అవకాశముంది. మొత్తం మీద జగన్ దారి ఎటన్నది రాజకీయంగా చర్చనీయాంశమైంది. రానున్న కాలంలో దీనిపై పూర్తి స్థాయిలో క్లారిటీ రానుంది.రాజకీయా

వైసీపీ 'సెల్ఫ్ గోల్' వ్యూహం !

విజయవాడ : విజయవాడ మేయర్ ఎన్నికల పోరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వ్యూహం ఆ పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేసేలా ఉంది. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిలో ఎలాగైనా చిచ్చు పెట్టాలనే కుతంత్రంతో.. ఎన్నికల బరిలో ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకి వైసీపీ సోషల్ మీడియా, ద్వితీయ శ్రేణి నేతలు పరోక్షంగా పూర్తి మద్దతు ప్రకటిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. ఈ ఎన్నికను ఎప్పటిలాగే పాత సామాజిక సమీకరణాలైన కమ్మ వర్సెస్ కాపు పోరుగా మార్చేయాలని చూస్తూ, ప్రధాన పోటీ వంగవీటి వర్సెస్ ఏబీవీ అన్నట్లుగా ఒక కృత్రిమ వాతావరణాన్ని సృష్టించేందుకు తాపత్రయపడుతున్నారు. కూటమి ఐక్యతను దెబ్బతీసి, కాపు-కమ్మ ఓట్లను చీల్చడం ద్వారా కూటమిలో రాజకీయ అగాధాన్ని సృష్టించాలనే కుయుక్తితోనే వైసీపీ ఈ పరోక్ష ప్రచారానికి తెరతీసింది.ఈ వికృత రాజకీయం నడుపుతున్న క్రమంలో వైసీపీ నాయకత్వం ఒక కీలకమైన ప్రాథమిక వాస్తవాన్ని పూర్తిగా విస్మరిస్తోంది. బరిలో స్వయంగా తమ పార్టీ తరపున అధికారిక అభ్యర్థి ఒకరు పోటీలో ఉన్నారన్న సంగతినే తాడేపల్లి వర్గాలు గాలికొదిలేశాయి. సొంత అభ్యర్థి గెలుపు కోసం వ్యూహాలు రచించి, క్షేత్రస్థాయిలో పార్టీ ఓటర్లను ఏకం చేయాల్సిన వైసీపీ.. ప్రత్యర్థి కూటమిని దెబ్బకొట్టే ఏకైక అజెండాతో స్వతంత్రంగా బరిలో ఉన్న ఏబీవీని భుజానకెత్తుకోవడం వారి రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనం. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఏబీ వెంకటేశ్వరరావుపై తప్పుడు కేసులు బనాయించి, నిరంతరం వేధించిన వైసీపీ నేతలే.. నేడు రాజకీయ ప్రయోజనాల కోసం ఆయనకు అనుకూలంగా నెరేటివ్ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారు.క్షేత్రస్థాయి రాజకీయ సమీకరణాలను నిశితంగా పరిశీలిస్తే.. వైసీపీ పన్నిన ఈ వల చివరకు వారికే ఉచ్చుగా మారే స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కూటమి వర్గాల్లో కమ్మ, కాపు సామాజిక వర్గాలతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ ఓటర్లంతా పూర్తి సమన్వయంతో కూటమి అభ్యర్థి వంగవీటి వెంటే ఏకతాటిపై నిలబడుతున్నారు.

సిక్కోలులో విచిత్రం...

టీడీపీ అభ్యర్థే..వైసీపీ మేయర్

శ్రీకాకుళం : శ్రీకాకుళం టీడీపీ నేత గుండా లక్ష్మి దేవి పార్టీకి రాజీనామా చేశారు. మాజీ ఎమ్మెల్యే అయిన ఆమెకు గత ఎన్నికల్లో టిక్కెట్ నిరాకరించారు. కూటమి ప్రభుత్వంలో తను ఆశించిన ప్రాధాన్యత దక్కకపోవడం, పొత్తులో భాగంగా మేయర్ స్థానాన్ని జనసేనకు కేటాయించడంతో అసంతృప్తికి గురయ్యారు. అదే సమయంలో వైసీపీ నుంచి ఆమెకు మేయర్ ఆఫర్ వచ్చింది. మేయర్ టిక్కెట్ ఇస్తామని ఆశపెట్టడంతో పార్టీ మారాలని నిర్ణయించుకున్నారు.సుమారు 40 ఏళ్ల పాటు ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు నాయకత్వం వరకు టీడీపీ అభివృద్ధి కోసం తన కుటుంబం అంకితమై పనిచేసిందని, అలాంటి పార్టీని ఇప్పుడు వీడాల్సి రావడం ఎంతో బాధగా ఉందని గుండ లక్ష్మీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త, దివంగత మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ అడుగుజాడల్లో నడుస్తూ శ్రీకాకుళంలో పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన తనకు, కీలకమైన సమయంలో తగిన గుర్తింపు లభించలేదని ఆమె వాపోయారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడిన తమను కాదంటూ స్థానికంగా కొందరు వ్యూహాత్మకంగా అణగదొక్కాలని చూశారని, ఈ అవమానాల భారాన్ని మోయలేకే పార్టీ వీడేందుకు సిద్ధమయ్యామని ఆమె తన సన్నిహితులు, అనుచరుల వద్ద ఆవేదన వెళ్లగక్కినట్లు తెలుస్తోంది.శ్రీకాకుళం మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు రంగంలోకి దిగి గుండ లక్ష్మీదేవిని పార్టీలోకి ఆహ్వానించడంతో పాటు, శ్రీకాకుళం నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా ఆమెను బరిలో దింపేందుకు రంగం సిద్ధం చేశారు. నగరంలో గుండ కుటుంబానికి ఉన్న బలమైన పట్టును, సామాజికవర్గ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల ఖర్చంతా పార్టీయే భరిస్తుందని హామీ ఇవ్వడంతో.. గుండ లక్ష్మీదేవి వైసీపీ కండువా కప్పుకోవడానికి ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. త్వరలోనే ఆమె తన అనుచరులతో విస్తృత సమావేశం నిర్వహించి అధికారికంగా ఫ్యాన్ పార్టీ గూటికి చేరనున్నట్లు తెలుస్తోంది.

విజయనగరంలో దెబ్బకు సిక్కోలులో రీవెంజ్

స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట ఉత్తరాంధ్ర రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. బొత్స మేనల్లుడు మజ్జి శ్రీనును తమ పార్టీలో చేర్చుకోవడం ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి టీడీపీ షాకిచ్చింది. మజ్జి శ్రీను పార్టీ మారడం విజయనగరం జిల్లాలో వైసీపీకి గట్టి షాక్ అని చెప్పొచ్చు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఆయనకు అనుచరగణం ఉంది. మజ్జి శ్రీనుతోపాటు ద్వితీయ శ్రేణి నాయకులు కూడా టీడీపీలోకి వెళ్లారు. 2019 ఎన్నికల్లో విజయనగరం జిల్లాలో జగన్ పార్టీ క్లీన్‌స్వీప్ చేయడంలో ఈయన కీలక పాత్ర పోషించారు. పార్టీలో



చేరగానే ఆయనకు అరకు లోక్ సభ టీడీపీ అబ్జర్వర్‌గా బాధ్యతలు అప్పగించారు.మజ్జి శ్రీనును చేర్చుకోవడం ద్వారా విజయనగరం జిల్లాలో వైసీపీని టీడీపీ దెబ్బకొడితే.. గుండ ఫ్యామిలీని తమవైపు తిప్పుకోవడం ద్వారా తెలుగుదేశం పార్టీకి శ్రీకాకుళంలో రివర్స్ షాక్ ఇవ్వడానికి వైసీపీ రెడీ అవుతోంది.శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి టీడీపీకి రాజీనామా చేసి.. వైసీపీలో చేరబోతున్నారు. తెలుగు దేశం పార్టీతో గుండ ఫ్యామిలీకి 40 ఏళ్ల అనుబంధం ఉంది. 1982లో ఎన్టీఆర్ ఆహ్వానం మేరకు ఆమె భర్త గుండ అప్పల సూర్యనారాయణ టీడీపీలో చేరారు. అప్పల సూర్యనారాయణ వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన మంత్రిగానూ పని చేశారు. 1985, 1989, 1994, 1999ల్లో ఆయన శ్రీకాకుళం ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2004, 2009 ఎన్నికల్లో ధర్మాన ప్రసాద రావు చేతిలో ఆయన ఓడిపోయారు. 2014 ఎన్నికల్లో అప్పల సూర్యనారాయణ సతీమణి లక్ష్మీదేవి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 ఎన్నికల్లో ఆమె ఓటమిపాలవగా.. 2024 ఎన్నికల్లో ఆమెకు టికెట్ కేటాయించలేదు. అప్పల సూర్యనారాయణ అనుచరుడిగా వ్యవహరించిన గోండు శంకర్‌కు టీడీపీ టికెట్ దక్కగా, ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు.2026 జనవరి 12న అప్పల సూర్యనారాయణ కన్నుమూశారు. శ్రీకాకుళంలో రెండు చోట్ల ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తామని తన కుమారులు చంద్రబాబు నాయుణ్ని కలిసి కోరారని.. పార్టీ అధినేత అంగీకరించినా, విగ్రహం ఏర్పాటు చేయనీయలేదని లక్ష్మీదేవి వాపోయారు. 40 ఏళ్లుగా పార్టీలో ఉంటున్న తమను అవమానాలకు గురి చేస్తున్నారని, తట్టుకోలేకే తాను పార్టీకి రాజీనామా చేస్తున్నానని ఆమె ప్రకటించారు.గుండ లక్ష్మీదేవి తన అనుచరులతో కలిసి వైఎస్సార్సీపీలో చేరబోతున్నారని ధర్మాన ప్రసాద రావు ఇప్పటికే బహిరంగంగా ప్రకటించారు. 50 వేల మంది అనుచరులతో ఆమె వైసీపీలోకి రాబోతున్నారన్నారు. గుండ లక్ష్మీదేవి ధర్మాన బ్రదర్స్‌కు వరుసకు సోదరి అవుతారు. టీడీపీలో గుండ ఫ్యామిలీ అసంతృప్తితో ఉన్న విషయాన్ని గమనించిన ధర్మాన ఆమెను వైసీపీలోకి ఆహ్వానించారని తెలుస్తోంది. గుండ లక్ష్మీదేవి వైసీపీలో చేరితే ఆమెకు మేయర్ టికెట్ ఇస్తామని.. ఖర్చు మొత్తం తామే భరిస్తామని ధర్మాన హామీ ఇచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కోర్టు కేసు కారణంగా శ్రీకాకుళం కార్పొరేషన్ ఎన్నికలు ఇప్పుడు జరగడం లేదు. అంతేకాదు 2029 ఎన్నికల్లో ఆమె చిన్నకుమారుడు గుండ విశ్వనాథ్‌కు శ్రీకాకుళం ఎంపీ టికెట్ కూడా ఇచ్చే అవకాశం ఉందని సమాచారం.

శ్రీకాకుళం మేయర్ రేసులో వైసీపీ తరఫున గుండ లక్ష్మీదేవి నిలబడితే.. కూటమి అభ్యర్థికి గట్టిపోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. శ్రీకాకుళంలో గుండ ఫ్యామిలీకి మంచి పట్టు ఉంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సీట్ల పంపకాల్లో భాగంగా శ్రీకాకుళం మేయర్ స్థానాన్ని జనసేనకు కేటాయించారు. టీడీపీ ఓటు బ్యాంక్ పూర్తిగా జనసేనకు బదిలీ అవుతుందా అనేది ఒక ప్రశ్న. అలాగే గుండ లక్ష్మీదేవి వెంట ఆమె అనుచరగణం కూడా పార్టీ మారితే.. టీడీపీ ఓటు బ్యాంకుకు కూడా గండిపడుతుంది. ఈ రెండూ జనసేన అభ్యర్థికి పడే ఓట్లను ప్రభావితం చేసే అవకాశం ఉంది.అంటే విజయనగరంలో వైసీపీకి టీడీపీ షాకిస్తే.. జగన్ పార్టీ దానికి శ్రీకాకుళం బదులు తీర్చుకోనుందన్నమాట. ఈ రెండు పార్టీల వ్యూహాలు, ప్రతివ్యూహాలతో ఉత్తరాంధ్ర రాజకీయం రసవత్తరంగా మారుతోంది. అయితే ఈ పరిణామాలు శ్రీకాకుళం మేయర్‌గా పోటీ చేయనున్న జనసేనను టెన్షన్ పెట్టే అవకాశం ఉంది.

వేంపల్లెలో ఘనంగా ముగిసిన వాసవి మాత దసరా ఉత్సవాలు

-పాన్పుసేవ, విశ్వరూప దర్శనంతో ముగింపు.. పేదలకు అన్నదానం

వేంపల్లె అక్టోబరు 22(కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. చివరి రోజు వాసవి మాతకు పాన్పుసేవ నిర్వహించడంతో పాటు భక్తులకు విశ్వరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం శాశ్వత ఉభయదారుల సహకారంతో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేంపల్లెకు చెందిన ప్రముఖ ఎంబీబీఎస్ వైద్యులు డాక్టర్ ఎస్.ఎఫ్. భాషా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ ఆయనను దుశ్శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, పాలకవర్గం సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన భక్తులకు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా ప్రవీణ్ కుమార్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ, అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్, అవోపా మహిళా విభాగం అధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కల్యాణ మండపం, మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, అవోపా, అవోపా మహిళా విభాగాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

-అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7 మండలాల పోలింగ్ సిబ్బందికి శిక్షణ

-పులివెందుల ఆర్డీవో చెన్నయ్య.

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 22

పులివెందుల అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను పులివెందుల ఆర్డీవో చెన్నయ్య గురువారం పరిశీలించారు.పులివెందుల నియోజకవర్గ పరిధిలోని 7 మండలాలకు చెందిన పోలింగ్ అధికారులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.?ఈ సందర్భంగా ఆర్డీవో చెన్నయ్య శిక్షణా తరగతులను ప్రత్యక్షంగా పర్యవేక్షించి,ఎన్నికల విధులపై అధికారులకు కీలక సూచనలు, సలహాలు అందించారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పారదర్శకంగా,బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.మాస్టర్ ట్రైనర్లు వివరించే ప్రతి





అంశాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకుని సందేహాలను నివృత్తి చేసుకోవాలని అధికారులకు తెలిపారు.?ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, మాస్టర్ ట్రైనర్లు మరియు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి హాజరైన పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మెజారిటీతో గెలిపించండి,

-వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో పులివెందులలో జోరుగా ఎన్నికల ప్రచారం

-అంకాలమ్మ పేటలో చైర్మన్ అభ్యర్థి వై.ఎస్.ప్రమీల ఇంటింటా ప్రచారం

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 22:

పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని 28,29 వార్డులు మరియు అంకాలమ్మ పేట ప్రాంతాలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి వై.ఎస్.ప్రమీల గురువారం విస్తృతంగా పర్యటించి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.స్థానిక వార్డు కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఆమె కాలనీలలో పాదయాత్ర చేపట్టారు.?ఈ సందర్భంగా వై.ఎస్.ప్రమీల ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను,మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ వైఎస్సార్సీపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న





వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.వార్డులలో నెలకొన్న తాగునీరు,డ్రైనేజీ,వీధి దీపాల వంటి మౌలిక వసతుల సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించి,పులివెందుల పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.? ఈ కార్యక్రమంలో 28,29 వార్డుల వైఎస్సార్సీపీ కౌన్సిలర్ అభ్యర్థులు,స్థానిక వార్డు ముఖ్య నాయకులు,కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కాలనీవాసులు అభ్యర్థులకు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు.

చిత్తూరు నగర కార్పొరేషన్ ఎన్నికలు

-కూటమి మేయర్ అభ్యర్థి కటారి హేమలత గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని ప్రారంభించిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు

చిత్తూరు కదిలించే వార్త 22 అక్టోబర్

చిత్తూరు నగర కార్పొరేషన్ ఎన్నికల సమరంలో కూటమి తన ప్రచార శంఖారావాన్ని పూరించింది. కూటమి అధికారిక మేయర్ అభ్యర్థి కటారి హేమలత ఎన్నికల ప్రచార కార్యక్రమం చిత్తూరు నగరంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రచార కార్యక్రమంలో చిత్తూరు లోక్‌సభ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టిడిపి సీనియర్ నేత చంద్ర ప్రకాష్ ముఖ్య అతిథులుగా పాల్గొని, ప్రచారాన్ని ముందుకు నడిపించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు, ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ, చిత్తూరు నగర సమగ్ర అభివృద్ధి కూటమితోనే సాధ్యమన్నారు. నగర ప్రజల సమస్యలను క్షుణ్ణంగా తెలిసిన, నిరంతరం ప్రజల్లో ఉండే సమర్థురాలైన నాయకురాలు కటారి హేమలత అని వారు కొనియాడారు. నగరంలో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సమస్యల పరిష్కారం, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ, ప్రజా రక్షణే ధ్యేయంగా కూటమి ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. నగర ప్రగతి ప్రస్థానంలో భాగస్వాములు



కావాలని, కూటమి అభ్యర్థి కటారి హేమలత గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చిత్తూరు నగర ప్రజలకు, ఓటర్లకు ఎంపీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీ హృదయపూర్వక విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చిత్తూరు నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని, అభ్యర్థికి తమ పూర్తి మద్దతును పలికారు.

చిత్తూరు ఏకగ్రీవాలపై కలెక్టర్ సీరియస్

-24 గంటల్లోగా నివేదిక ఇవ్వాలని ఆర్వోలకు నోటీసులు జారీ

చిత్తూరు కదిలించే వార్త 22 అక్టోబర్

ఉపసంహరణల వెనుక కారణాలపై ప్రశ్నల వర్షం బీ-ఫారాల చింపివేత, సిబ్బందిపై దాడి ఘటనలపై కమిషనర్‌కు ఆదేశాలు చిత్తూరు నగరపాలక సంస్థ కార్పొరేషన్ ఎన్నికల్లో ఏకంగా 51 డివిజన్లు ఏకగ్రీవం కావడంపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏకగ్రీవాల వ్యవహారంపై 24 గంటల్లోగా రాతపూర్వక నివేదిక సమర్పించాలని రిటర్నింగ్ అధికారులందరికీ ఆర్వోలకుఆయన గురువారం నోటీసులు జారీ చేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులతో పాటు వామపక్షాలు, స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్ పత్రాలను దొంగ సంతకాలతో ఉపసంహరించుకునేలా చేయడం వల్లే 51 డివిజన్లు ఏకగ్రీవం అయ్యాయని ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. ఇప్పటికే ఈ వ్యవహారంపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఎస్ఈసీ ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయపోరాటానికి సైతం సిద్ధమవుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో కలెక్టర్ సుమిత్ కుమార్ స్పందించారు.

-ఆర్వోలకు కలెక్టర్ సంధించిన ప్రశ్నలు..

నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే నాటికి ఎంతమంది అభ్యర్థులు బరిలో ఉన్నారు నేరుగా ఎవరు వచ్చి నామినేషన్లు ఉపసంహరించుకున్నారు ఉపసంహరణకు వారు తెలిపిన కారణాలు ఏమిటి అభ్యర్థుల, ప్రతిపాదకుల ధ్రువీకరణను అధికారులు స్వయంగా పరిశీలించారా ఈ ప్రశ్నలన్నింటికీ స్పష్టమైన రాతపూర్వక సమాధానాలు ఇవ్వాలని ఆర్వోలను కలెక్టర్ ఆదేశించారు. వీటితో పాటు కార్పొరేషన్ కార్యాలయంలో చోటుచేసుకున్న బీ-ఫారాల చింపివేత, ప్రభుత్వ ఉద్యోగిపై జరిగిన దాడి, కెమెరాల ధ్వంసం ఘటనలపైనా సమగ్ర నివేదిక ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ తాజా ఆదేశాలతో రిటర్నింగ్ అధికారుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. నివేదికలో పూర్తి వాస్తవాలు వెల్లడించాలా, లేదా అన్న సందిగ్ధంలో వారు ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఈ 51 డివిజన్ల ఏకగ్రీవాల వ్యవహారం చివరకు ఏ అధికారి మెడకు చుట్టుకుంటుందో, ఎవరి ఉద్యోగానికి ముప్పు



తెస్తుందోనని స్థానికంగా తీవ్ర చర్చ సాగుతోంది.



రెండో రోజు ఐదు నామినేషన్లు దాఖలు

-నాలుగు టీడీపీకి.. ఒకటి కాంగ్రెస్ తరపున

వేంపల్లె అక్టోబర్ 22 (కదిలించే వార్త):

వేంపల్లె మండలంలో ఎంపీటీసీ స్థానాలకు జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియలో రెండో రోజు ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో నాలుగు నామినేషన్లు తెలుగుదేశం పార్టీ తరఫున, ఒక నామినేషన్ కాంగ్రెస్ పార్టీ తరఫున దాఖలైనట్లు సమాచారం.వేంపల్లె 1వ ఎంపీటీసీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరఫున ఒక నామినేషన్ దాఖలు కాగా, వేంపల్లె 2వ, 9వ ఎంపీటీసీ స్థానాలకు ఒక్కొక్క నామినేషన్ దాఖలైంది. మిగిలిన నామినేషన్లు టీడీపీ అభ్యర్థుల తరఫున దాఖలైనట్లు తెలిసింది.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కొనసాగుతోంది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగసుధ ఆధ్వర్యంలో అధికారులు నామినేషన్ల ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు.

కమల్ అమృత్ వాణి-293

సహకారేణ కార్యాణి సులభాని భవంతి హి।
భారవిభాగసామర్థ్యం సమూహస్య బలం భవేత్॥

తాత్పర్యం. ఒక్కరి శక్తికి పరిమితులు ఉండవచ్చు;కానీ అనేకమంది కలిసినప్పుడు సామర్థ్యం పెరుగుతుంది.ఒక పెద్ద పనిని చిన్నచిన్న బాధ్యతలుగా విభజిస్తే దాన్ని సులభంగా, సమర్థంగా పూర్తి చేయవచ్చు.పనిని పంచుకోవడం అంటే బాధ్యతను తప్పించుకోవడం కాదు;సామూహిక లక్ష్యాన్ని చేరేందుకు పరస్పరం తోడ్పడటం.కలిసి పనిచేసే బృందంలో విశ్వాసం పెరుగుతుంది, సమయం ఆదా అవుతుంది, ఫలితాల నాణ్యత మెరుగవుతుంది.



✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

-ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 22

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాథునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు



రెండో రోజు రేణిగుంట స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి





తిరుపతి రూరల్ కదిలించే వార్త 22 అక్టోబర్

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రేణిగుంటలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి గురువారం పరిశీలించారు.నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులతో, స్థానిక నాయకులతో ముచ్చటించి వారికి దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాల్లో ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల స్థాయి ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్నికల పరిశీలకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో వైసిపి, విజయాన్ని తట్టుకోలేక కూటమి పోలీసులతో అక్రమాలు

-నామినేషన్ వేయకుండా అభ్యర్థులను ఆపడం అప్రజాస్వామికం

-వేముల కృపానగర్ క్రాస్ వేముల కాలనీ వద్ద అడ్డుకున్న పోలీసులు



వేముల కదిలించే వార్త అక్టోబర్ 22

ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయాన్ని తట్టుకోలేక కూటమి ప్రభుత్వం, టిడిపి నాయకులు మరియు పోలీసులు అక్రమాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వేముల మండలం వైసీపీ శ్రేణులు పేర్కొన్నారు, అభ్యర్థులందరూ శాంతియుతంగా నామినేషన్ కి వెళ్తామని చెప్తున్నా .. వేముల మండలం వైఎస్సార్సీపీ అభ్యర్థులను నామినేషన్ వేయకుండా స్థానిక కృపానగర్ జగనన్న కాలనీ వద్ద అడ్డుకోవడం, వారికి మద్దతుగా నిలిచిన నాయకులను రాకోకుండా ఆపడం చేస్తున్న పోలీసులు నామినేషన్ వేయకుండా అభ్యర్థులను ఆపడం జరిగింది ప్రజాస్వామ్య సూత్రాలను కూటమి ప్రభుత్వం పూర్తిగా ఉల్లంఘిస్తోంది. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ పోలీసు వ్యవస్థను వాడుకోవడం అప్రజాస్వామికం. ఈ అరాచకాలను ప్రజలందరూ గమనిస్తున్నారు, తగిన సమయంలో ఖచ్చితంగా బుద్ధి చెప్తారని హేతువు వలికారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్ మహేష్

పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గోపీనాథ్



తిరుపతి రూరల్ కదిలించే వార్త 22 అక్టోబర్

తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ మహేష్ యాదవ్ కీ జన్మదిన శుభాకాంక్షలు, కలియుగ వెంకటేశ్వర స్వామి, గంగమ్మ తల్లి దివ్య ఆశీస్సులతో మరెన్నో జన్మదినాలు సంపూర్ణ ఆరోగ్యంగా మహేష్ జరుపుకోవాలని ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్, సభ్యులు తొండమ నాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, పెరియర్ స్వామి రామ్ కుమార్ తదితరులు

రెండు బైకులు ఢీ.. బాలుడు మృతి

-మరో బాలుడికి తీవ్ర గాయాలు

వేంపల్లె. అక్టోబరు 22 (కదిలించే వార్త):



వేంపల్లె మండలం టి. వెలమవారిపల్లి సమీపంలో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో 14 ఏళ్ల బాలుడు మృతి చెందగా, మరో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనతో మృతుడి కుటుంబంలో విషాదం నెలకొంది.స్థానికుల సమాచారం మేరకు.. మండలంలోని టి. ఎర్రమరవల్లె గ్రామానికి చెందిన ఆసిఫ్ బాషా (14), ఉషా కిరణ్ ఇద్దరూ తొమ్మిదో తరగతి చదువుతున్నారు. వీరు ప్రయాణిస్తున్న రెండు బైకులు టి. వెలమవారిపల్లి గ్రామ సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. ఆసిఫ్ బాషాను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు సమాచారం. మరో బాలుడికి కాలు విరగడంతో తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. చిన్న వయసులోనే బాలుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.

టిడిపి అధికారంలో అభివృద్ధి చేసిన పోస్టర్


ఆవిష్కరించారు తిరుపతి ఇంచార్జ్ శ్రీనివాసులు



తిరుపతి రూరల్ కదిలించే వార్త 22 అక్టోబర్

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్ల కాలంలో తిరుపతి అభివృద్ధికి విశేష కృషి చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో చెప్పాం చేస్తున్నాం అనే పోస్టర్ ను తిరుపతి నియోజకవర్గం ఇన్చార్జి, మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్. క్లస్టర్ ఇన్చార్జ్ దంపూరి భాస్కర్ యాదవ్, రాజు యాదవ్ మురగ మహిళలు నాయకులతో కలిసి విడుదల చేశారు.

టీటీడీ అన్నదాన ట్రస్ట్ కి శ్రీవారి భక్తుడు విరాళాలు



తిరుమల కదిలించే వార్త 22 అక్టోబర్

గూడూరుకు చెందిన శ్రీ వుట్టి వేంకటేశ్వర్లు అనే భక్తుడు టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు గురువారం రూ.33,00,116 విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తరపున వారి ప్రతినిధి మోహన్ కుమార్ రెడ్డి తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో శ్రీ ని.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.10 లక్షల విరాళం

తిరుమల కదిలించే వార్త 22 అక్టోబర్



తిరుమల లోదహైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ని కలిసి విరాళం అందజేసిన హైదరాబాద్ కు చెందిన పీ. వీరేంద్ర బాబు. దాత పీ. వీరేంద్ర బాబు ను అభినందిస్తూ, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి, వారి కుటుంబ సభ్యులకు ఉండాలని ఆకాంక్షించిన చైర్మన్ ప్రాణదాన ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్

గండి ఆలయ టెండర్లలో తొమ్మిది ఖరారు

-మరో ఎనిమిది అంశాలకు వాయిదా

గండి అక్టోబరు 22(కదిలించే వార్త):



గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో వివిధ వస్తువుల సరఫరా, ఇతర హక్కుల కేటాయింపునకు గురువారం నిర్వహించిన టెండర్లలో తొమ్మిది అంశాలకు తక్కువ ధరలు కోట్ చేసిన వారిని ఎంపిక చేశారు. మొత్తం 17 అంశాలకు టెండర్లు ఆహ్వానించగా, ఎనిమిది అంశాలకు సంబంధించిన ప్రక్రియ వాయిదా పడింది. ఆన్‌లైన్ టెండర్లలో ఎవరూ పాల్గొనలేదు.వస్త్రాల సరఫరాకు ప్రొద్దుటూరుకు చెందిన దొంతు టెక్స్టైల్స్, ప్లంబింగ్, విద్యుత్ సామగ్రి సరఫరాకు వేంపల్లెకు చెందిన దీకే కన్స్ట్రక్షన్ తక్కువ ధరలు కోట్ చేశాయి. ప్రింటింగ్, ఎంవీ ఫారాల ముద్రణ, ఫ్లెక్సీ బోర్డుల సరఫరాకు కడపకు చెందిన బాలాజీ ఎంటర్‌ప్రైజెస్ ఎంపికైంది. శానిటేషన్ సామగ్రి సరఫరాకు వేంపల్లెకు చెందిన కామిశెట్టి ఏజెన్సీస్, గోశాలకు ఎండు గడ్డి, వచ్చి గడ్డి, తౌడు సరఫరాకు బత్రేపల్లికి చెందిన ఎం. గంగాధర, లడ్డూ పెట్టెలు, పులిహోర, హ్యాండిల్ కవర్ల సరఫరాకు హైదరాబాద్‌కు చెందిన ప్రైమ్ ప్లాస్టిక్ కంపెనీ తక్కువ ధరలు కోట్ చేశాయి. గోశాలలో పేడ సేకరణ హక్కుకు ఇడుపులపాయకు చెందిన పి. బాలమని ఎంపికయ్యారు.

-వాయిదా పడిన అంశాలివీ..

దేవస్థానంలో శుభకార్యాలకు వందిళ్లు, విద్యుత్, పూల అలంకరణలు; భక్తుల పాదరక్షల భద్రత; స్వామివారి అలంకరణకు పూలు, పూలమాలలు; అన్నదానానికి అరటి ఆకులు; మామిడి తోరణాలు, అరటి పిలకలు; స్టేషనరీ సామగ్రి సరఫరా; ఖాళీ నెయ్యి డబ్బాలు, ప్లాస్టిక్ సంచులు, పాత ఇనుప సామగ్రి తదితరాల విక్రయ హక్కులకు సంబంధించిన టెండర్లను వాయిదా వేశారు. వీటికి త్వరలో మళ్లీ ఈ-టెండర్లు, సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.టెండర్ల ప్రక్రియలో జిల్లా దేవాదాయ శాఖ వర్యవేక్షణ అధికారి సి. శివయ్య, ఆలయ చైర్మన్ కల్లూరి వెంకటస్వామి, పాలకమండలి సభ్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ డి. రవిచంద్రారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్లకు పటిష్ట భద్రత



-నీసీ కెమెరాలు.డ్రోన్లతో నిరంతర నిఘా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు

-జిల్లా వ్యాప్తంగా నామినేషన్ కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీసు బలగాలతో విస్తృత బందోబస్తు.

-డ్రోన్లు. సీసీ కెమెరాల ద్వారా నిఘా.. పోలీన్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతర పర్యవేక్షణ

-ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు.

తిరుపతి రూరల్ కదిలించే వార్త 22అక్టోబర్



తిరుపతి జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు పోలీస్ శాఖ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా నామినేషన్ కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీసు బలగాలతో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు.

నామినేషన్ కేంద్రాల వద్ద డ్రోన్ కెమెరాలు, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా భద్రతా పరిస్థితులను ఎప్పటికప్పుడు వర్యవేక్షిస్తున్నారు. అవసరమైన ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, వరిస్థితులకు అనుగుణంగా తక్షణ చర్యలు తీసుకునేలా పోలీసు అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద జనసమూహాలను నియంత్రించడం, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం, అభ్యర్థులు మరియు వారి ప్రతినిధులు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించేలా చూడటంపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. నామినేషన్ల ప్రక్రియకు ఆటంకం కలిగించడం, ఇతరులను భయభ్రాంతులకు గురిచేయడం, ఘర్షణలకు పాల్పడడం లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడడం వంటి ఉల్లంఘనలపై సంబంధిత చట్టాలు, ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఏవైనా సమస్యలు ఎదురైనా, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు గమనించినా వెంటనే డయల్ 112 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తెలియజేశారు

గ్రామ సాయినుంచి రిపబ్లికన్ పార్టీ ని బలోపేతం చేసాం:

-రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకటి చార్లెన్

కడప అక్టోబర్ 22: కదిలించే వార్త



అండ్ ఎలక్ట్రానిక్ మీడి యా రాష్ట్ర చైర్మన్ జ్యోతి జార్జ్ తదితరులు పాల్గొన్నారు

తమ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అత్వాలే) ను గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాయలసీమ ఇన్ చార్జి చీకటి చార్లెస్ అన్నారు, బుధవారం నగరంలోని ఆ పార్టీ కార్యాల యంలో జిల్లా అధ్యక్షుడు ఆకాశి సురేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చార్లెస్ మాట్లా డారు.తమ పార్టీ జాతీయ వర్కిం గ్ ప్రెసిడెంట్ డా ఎం వెంకట స్వా మి,సౌత్ ఇండి యా ప్రెసిడెంట్ ఎన్ డి అజయ్ ప్రసన్న,రాష్ట్ర అధ్యక్షు డు కొమ్మ బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు తాము ఈ నిర్ణ యం తీసుకున్నట్లు తెలిపా రు.త్వర లో , నియోజ కవ ర్గం,మండల కమిటీలను వేస్తున్నట్లు ప్రకటిం చారు.తమ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, కేంద్ర మంత్రి రాం దాస్ అత్వాలే కేంద్ర ప్రభుత్వం, ఎన్డీయే కూట మికి అలయెన్స్ లో ఉన్నారని, ఆయన ఆదేశాల మేరకు పార్టీ విధి విధానాలు ఉంటాయని చెప్పారు.జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయా లని అధిష్టానం ఆదేశించి నప్ప టికీ సమయాభావం లేనందున విరమించుకున్నామని అన్నారు, అయితే రానున్న జనరల్ ఎన్నిక ల్లో ప్రతి నియోజకవర్గంలో తమ పార్టీ అభ్యర్థి పోటీలో ఉంటారని తెలిపారు.ఈ సమా వేశంలో ప్రింట్

రాచమల్లుకు రాజకీయ విలువలు లేవు.. గత ఘటనలకు సమాధానం చెప్పాలి

-ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యేపై టీడీపీ మాజీ ఇన్‌ఛార్జ్ ఉక్కు ప్రవీణ్ కుమార్ రెడ్డి విమర్శలు

కడప అక్టోబర్ 22 కదిలించే వార్త



ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిపై టీడీపీ మాజీ ఇన్‌ఛార్జ్ ఉక్కు ప్రవీణ్ కుమార్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గురువారం కడప నగరంలోని వైయస్సార్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ఎదురుదెబ్బలు తగిలినా రాచమల్లు తన వైఖరిని మార్చుకోవడం లేదని విమర్శించారు. గతంలో జరిగిన రాజకీయ పరిణామాలకు సమాధానం చెప్పకుండా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ నేత నందం హత్యకు గురైన ఘటనను ప్రస్తావించిన ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆ ఘటనకు రాచమల్లు బాధ్యత వహించాలని ఆరోపించారు. అప్పట్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో తనపై 17 కేసులు పెట్టించారని ఆరోపిస్తూ, అప్పటి పరిణామాలపై రాచమల్లు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాచమల్లు రాజకీయాలు హింసాత్మక ధోరణిలో సాగుతున్నాయని, ఆయనకు రాజకీయ విలువలు లేవని ప్రవీణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే ముందు గతంలో చోటుచేసుకున్న ఘటనలపై స్పష్టత ఇవ్వాలని అన్నారు. అలాగే, 2029లోపు తనను చంపాలని, లేదంటే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ శ్రేణుల అంతుచూస్తామని రాచమల్లు హెచ్చరించినట్లు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలు బెదిరింపు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ ప్రత్యర్థులను బెదిరించే ధోరణికి చోటు ఉండకూడదని పేర్కొన్నారు. గతంలో జరిగిన ఘటనలపై సమాధానం చెప్పాలని రాచమల్లును డిమాండ్ చేశారు. ఈ విమర్శలతో ప్రొద్దుటూరు రాజకీయాల్లో మరోసారి మాటల యుద్ధం మొదలైంది. ఇరు పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల నేపథ్యంలో స్థానిక రాజకీయ వాతావరణం వేడెక్కింది.

మల్లేపల్లి ఎంపీటీసీ-1 అభ్యర్థిగా గంటా నాగ సాయి వరలక్ష్మి నామినేషన్

గండేపల్లి అక్టోబర్ 22 (కదిలించే వార్త):



అవినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు

గండేపల్లి మండలం మల్లేపల్లి ఎంపీటీసీ-1 స్థానానికి కూటమి నాయకులు బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థిగా గంటా నాగ సాయి వరలక్ష్మి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఆమె నామినేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గంటా నాగ సాయి వరలక్ష్మి మాట్లాడుతూ మల్లేపల్లి గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.జనసేన ప్రోగ్రాం కమిటీ సభ్యులు రామకుర్తి నరసింహం,గ్రామ టీడీపీ నాయకులు దిడ్డి చిన్న శ్రీను,తెలగరెడ్డి భద్రం, జనసేన నాయకులు బత్తుల రమణ, తదితరులు పాల్గొన్నారు.మండల పరిషత్ 2026 సాధారణ ఎన్నికలకు సంబందించి రెండు రోజులుకు గాను 53 నామినేషన్లు దాఖలు

వైఎస్ అవినాష్ రెడ్డి సహా వైసీపీ నేతల అరెస్టు దుర్మార్గం

-ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారు.
-అధికార పార్టీ తీరుపై
-షేక్ అలీ అక్బర్ ఆగ్రహం

కడప అక్టోబర్ 22 కదిలించే వార్త

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, సీఈసీ సభ్యుడు సురేష్ బాబు సహా పలువురు వైసీపీ ముఖ్య నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ అలీ అక్బర్ తీవ్రంగా ఖండించారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకునేందుకు అధికార పక్షం పోలీసు వ్యవస్థను ఉపయోగించుకుంటోందని ఆయన ఆరోపించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ పార్టీలు తమ కార్యాలయాల్లో సమావేశాలు నిర్వహించుకోవడానికి, ప్రజా సమస్యలపై మాట్లాడటానికి కూడా స్వేచ్ఛ లేకుండా



పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిపక్షాల హక్కులను కాలరాస్తూ, ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకుండా అడ్డుకోవడం ఏ విధమైన ప్రజాస్వామ్యమని ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకుల దాడులకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని, మరోవైపు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదే నైతిక విజయమని స్పష్టం చేశారు.సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ప్రభుత్వానికి చెంపపెట్టు మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల దాఖలుకు గడువు పొడిగించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగిన నేపథ్యంలో, అభ్యర్థుల తుది జాబితా ప్రకటన గడువును ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించిన విషయాన్ని షేక్ అలీ అక్బర్ ప్రస్తావించారు. ఎన్నికల నిర్వహణ తీరుపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ఎన్నికల సంఘం, పోలీసు వ్యవస్థ, ప్రభుత్వ వనితీరును ప్రశ్నించేలా ఉన్నాయని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో హింసాత్మక పరిస్థితులు నెలకొంటే, అభ్యర్థులు భయంతో నామినేషన్లు వేయడానికి ముందుకు ఎలా వస్తారని ఆయన ప్రశ్నించారు. న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసినప్పటికీ అధికార పక్షం తీరు మారకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడానికి, ప్రతిపక్ష నాయకులను అరెస్టులతో భయపెట్టడానికి ప్రయత్నిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ప్రజల హక్కులను హరిస్తున్న పాలకులకు తగిన సమయంలో ప్రజాక్షేత్రంలో ఓటు ద్వారా ప్రజలే బుద్ధి చెబుతారని షేక్ అలీ అక్బర్ పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సై

-అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా సంగ్రామానికి సిద్ధం
-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ
-జగ్గంపేటలో సీట్ల సర్దుబాటు పూర్తి
-80 ఎంపీటీసీల్లో టీడీపీ 63, జనసేన 15, బిజెపి 2 - నాలుగు జడ్పీటీసీల్లో 3 టీడీపీ, 1 జనసేన

జగ్గంపేట అక్టోబర్ 22 (కదిలించే వార్త) :

స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేట నియోజకవర్గం స్థానిక సంస్థల ఎన్నికల వరిశీలకుడు అమలాపురం రూరల్ డెవలప్మెంట్ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడుతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు చెప్పాం చేస్తున్నాం అనే నినాదంతో గడిచిన రెండున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల సంగ్రామానికి వెళు న్నామని అన్నారు. ముఖ్యంగా కూటమి పార్టీలు ఎన్నికలకు వెళ్ళినప్పుడు ఆయా పార్టీల్లో కష్టపడుతూ సేవా దృక్పథంతో పనిచేస్తూ ప్రజల్లో మంచి పేరున్న నాయకులకు కూడా రిజర్వేషన్ల ప్రక్రియ వల్ల కొన్ని సీట్లు కూటమి పార్టీల వల్ల కొన్ని సీట్లు త్యాగం చేయవలసి వచ్చిందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని విధాల సహకరించిన జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ కు నాయకులకు బిజెపి నాయకులకు టిడిపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.జగ్గంపేట






నియోజకవర్గంలో 80 ఎంపీటీసీ స్థానాలకు గాను జనసేనకు 15 బిజెపికి 2 తెలుగుదేశం పార్టీ 63 స్థానాల్లో అభ్యర్థులను పోటీ చేయించడం జరుగుతుందని అదేవిధంగా నియోజకవర్గంలోని 4 జడ్పిటిసి స్థానాలకు గాను మూడు జడ్పిటిసి స్థానాలు టిడిపికి 1 జడ్పిటిసి గండేపల్లి జనసేనకు కేటాయించడం జరిగిందని అన్నారు. జగ్గంపేట నుండి జీను మణిబాబు కిర్లంపూడి నుండి తోట రవి గోకవరం నుండి డాక్టర్ టీనా కేర్లిన్ జనసేన నుంచి గండేపల్లి నుండి మంగిన గని లక్ష్మి పోటీ చేస్తున్నారని అన్నారు.ప్రజాస్వామ్యంలో ఎన్నికలు వచ్చినప్పుడు పార్టీలు తమ సత్తాను నిలబెట్టుకోవడానికి పోటీ చేసి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కావాలని కానీ జగన్ ప్రజల్లో ఇమేజ్ లేక స్థానిక సంస్థల ఎన్నికలను ఏదో విధంగా నిలుపుదల చేయాలని ప్రయత్నిస్తున్నారని దానికి కోర్టులకు వెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో స్థానిక సంస్థలను ఏ విధంగా నిర్వహించారో ప్రజలకు తెలిసిందని స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే కేంద్ర ప్రభుత్వం 16వ ఆర్థిక సంఘం ప్రకారం గ్రామాలకు నిధులు ఇచ్చి అభివృద్ధి చేస్తుందని గ్రామాలు అభివృద్ధి చెందడం జగన్మోహన్‌రెడ్డికి ఇష్టం లేకనే ఇలా చేస్తున్నారని అన్నారు.అబ్జర్వర్ అల్లాడ స్వామి నాయుడు మాట్లాడుతూ 80 ఎంపీటీసీ స్థానాలు నాలుగు ఎంపీపీ నాలుగు జడ్పిటిసి స్థానాలకు కూటమిలో అభ్యర్థులను నిలబెట్టడం చాలా కష్టమని సీనియార్టీ గల జ్యోతుల నెహ్రూ ఎక్కడా పొరపొచ్చాలకు పోకుండా అందరికీ ఆమోదయోగ్యంగా అభ్యర్థులను ఎంపిక చేశారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, అడపా భరత్, కన్నబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎన్ వి ఎన్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, ఘూజింగం సత్తిబాబు, కొత్తపల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి గా జీను మణిబాబు నామినేషన్







గండేపల్లి అక్టోబర్ 22 (కదిలించే వార్త) :

జగ్గంపేట జడ్పీటీసీ స్థానానికి కూటమి పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జీను మణిబాబు నామినేషన్ కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది.ముందుగా జగ్గంపేట గ్రామదేవత రావులమ్మ అమ్మవారికి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ జన సందోహంతో కాకినాడ బయలుదేరి వెళ్లి జిల్లా పరిషత్ భవనంలో నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరై ఆశీస్సులు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు,జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై మణిబాబుకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మణిబాబు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో అవకాశం కల్పించిన జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ లకు ధన్యవాదాలు తెలిపారు.జగ్గంపేట మండల అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజా సేవలో ఉంటానని హామీ ఇచ్చారు.జడ్పిటిసి టిడిపి అభ్యర్థి జీను మణిబాబుని అఖండ మెజార్టీతో గెలిపించుకుందాం మన ప్రాంత అభివృద్ధికి అన్ని విధాల సహకరించుకుందామని ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, అడబాల వెంకటేశ్వరరావు, అన్నవరం బోర్డు సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఎస్ఏ గఫూర్, రాయి సాయి, ఉప్పలపాటి బుల్లబ్బు, వేములకొండ జోగారావు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ం

61వ వార్డులో టీడీపీ అభ్యర్థి జయమ్మ ఇంటింటి ప్రచారం.. వార్డులో ఉత్సాహంగా సాగిన ప్రచారం!





-మద్దతుగా నిలవండి.. అభివృద్ధిని గెలిపించండి!

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 22 :

అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 61వ వార్డులో కూటమి అభ్యర్థి దొండ్లవాగు జయమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ, కూటమికి మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వార్డు సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న 61వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దొండ్లవాగు జయమ్మ గారికి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన, వార్డు అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉందని పేర్కొంటూ.. ప్రజల ఆశీస్సులు, ఆదరణే తమకు నిజమైన బలమని తెలిపారు. అభివృద్ధిని కొనసాగించేందుకు కూటమి అభ్యర్థులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఓటర్లను ఆత్మీయంగా అభ్యర్థించారు. ప్రజల నుంచి విశేష స్పందన! 61వ వార్డులో ఇంటింటి ప్రచారానికి వెళ్లిన అభ్యర్థి జయమ్మకు వార్డు ప్రజలు, మహిళలు, పెద్దలు ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రచారంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటూ తమ మద్దతును తెలియజేశారు. ప్రజలతో మమేక ఽవుతూ, వారి సమస్యలను తెలుసుకుంటూ సాగిన ప్రచారం 61వ వార్డులో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రజల ఆశీస్సులు, ఆదరణతో కూటమి అభ్యర్థి జయమ్మ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా ముందుకు సాగుతున్నారు.

61వ వార్డులో టీడీపీ అభ్యర్థి జయమ్మ ఇంటింటి ప్రచారం. వార్డులో ఉత్సాహంగా సాగిన ప్రచారం!

మద్దతుగా నిలవండి.. అభివృద్ధిని గెలిపించండి!ంఅనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 61వ వార్డులో కూటమి అభ్యర్థి దొండ్లవాగు జయమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ, కూటమికి మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వార్డు సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న 61వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దొండ్లవాగు జయమ్మ గారికి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన, వార్డు అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉందని పేర్కొంటూ.. ప్రజల ఆశీస్సులు, ఆదరణే తమకు నిజమైన బలమని తెలిపారు. అభివృద్ధిని కొనసాగించేందుకు కూటమి అభ్యర్థులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఓటర్లను ఆత్మీయంగా అభ్యర్థించారు. ప్రజల నుంచి విశేష స్పందన! 61వ వార్డులో ఇంటింటి ప్రచారానికి వెళ్లిన అభ్యర్థి జయమ్మకు వార్డు ప్రజలు, మహిళలు, పెద్దలు ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రచారంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటూ తమ మద్దతును తెలియజేశారు. ప్రజలతో మమేక ఽవుతూ, వారి సమస్యలను తెలుసుకుంటూ సాగిన ప్రచారం 61వ వార్డులో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రజల ఆశీస్సులు, ఆదరణతో కూటమి అభ్యర్థి జయమ్మ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా ముందుకు సాగుతున్నారు.

బాలాయపల్లి, వెంకటగిరి మండలాలలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు

తిరుపతి రూరల్ కదిలించే వార్త 22 అక్టోబర్



తిరుపతి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ లో భాగంగా రెండవ రోజు గురువారం తిరుపతి జిల్లాలోని బాలాయపల్లి, వెంకటగిరి మండల కార్యాలయాల్లో జరుగుతున్న ఎం పి టి సి నామినేషన్ ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ బాక్స్ లు, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. నామినేషన్ నుండి కౌంటింగ్ వరకు ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని, అధికారులను ఆదేశించారు

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎలక్షన్స్ సందర్భంగా

జగ్గంపేట మండలం ఎంపీటీసీలు రెండవ రోజు 57 నామినేషన్లు







కిర్లంపూడిలో రెండో రోజు 44 పీటీసీ నామినేషన్లు
వైసీపీ 22,
టీడీపీ 16 జనసేన 4 స్వతంత్రులు 2

జగ్గంపేట మండలం, కదిలించే వార్త, అక్టోబర్ 22 :

వైస్సార్సీపీ - 32టీడీపీ - 21 జనసేన- 4 ఇండిపెండెంట్- 0 గండేపల్లి మండలం ఎంపీటీసీలు రెండవ రోజు 41 నామినేషన్లుస్సార్సీపీ - 15 టీడీపీ - 18 జనసేన- 5 బీజేపీ - 1 ఇండిపెండెంట్- 2

వై ఎస్ జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన పాటంశెట్టి సూర్యచంద్ర దంపతులు

-స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తా-సూర్యచంద్ర
-తోట నరసింహం, తోట రాంజేల ఆధ్వర్యంలో చేరికలు







జగ్గంపేట ,అక్టోబర్ 22 (కదిలించే వార్త):

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వైసీపీ నాయకుడు పాటంశెట్టి సూర్యచంద్ర స్పష్టం చేశారు.జగ్గంపేట వైసీపీ ఇంచార్జి తోట నరసింహం ఆధ్వర్యంలో బుధవారం తాడేపల్లిలో తన భార్య శ్రీదేవితో పాటు ముఖ్యమైన అనుచరులతో కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సూర్యచంద్ర తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జగ్గంపేట నియోజకవర్గ పరిధిలో వైసీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని సూర్యచంద్ర విమర్శించారు. మళ్లీ ఓట్ల కోసం వచ్చి అన్ని వనులు చేస్తామంటూ కూటమి నాయకులు చెబుతున్న మాటలను ప్రజలు నమ్మవద్దని కోరారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ వథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు గుర్తుచేస్తూ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైన తీరును వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. జగ్గంపేట నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థులను గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూర్యచంద్ర పిలుపునిచ్చారు.

ఏపీలో 100 పట్టణ స్థానిక సంస్థలకు నవంబరు 1న ఎన్నికలు.. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈసీ నిర్ణయం

-ఆంధ్రప్రదేశ్‌లో 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల

-నవంబర్ 1న పోలింగ్, 3వ తేదీన ఓట్ల లెక్కింపు

-సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం నిర్ణయం

-కడప, తిరుపతి సహా నాలుగు చోట్ల తిరిగి నామినేషన్లకు అవకాశం



కదిలించే వార్త, అక్టోబర్ 22:

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై రాష్ట్ర ఎన్నికల సంఘం (రాజుజ) కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 100 పట్టణ స్థానిక సంస్థలకు నవంబర్ 1న పోలింగ్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా గురువారం ఓ ప్రకటనలో వెల్లడించారు. నవంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తామని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఈ షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు ఎన్నికల సంఘం పేర్కొంది.ఇటీవల నామినేషన్ల పర్వంలో వివాదాలు తలెత్తిన నేపథ్యంలో కడప, తిరుపతి కార్పొరేషన్లతో పాటు రాజంపేట, మైదుకూరు మున్సిపాలిటీలలోని కొన్ని వార్డులకు సంబంధించి తిరిగి నామినేషన్లు స్వీకరించాలని ఈసీ నిర్ణయించింది. ఈ నాలుగు పట్టణాల పరిధిలో అక్టోబర్ 23, 24 తేదీల్లో మళ్లీ నామినేషన్లు స్వీకరించనున్నట్లు పునేఠా తెలిపారు. అక్టోబర్ 25న నామినేషన్ల పరిశీలన పూర్తి చేసి, అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారని వివరించారు. తిరిగి నామినేషన్లకు అవకాశం కల్పించిన వార్డుల వివరాలను కూడా ఈసీ వెల్లడించింది. దీని ప్రకారం కడప కార్పొరేషన్‌లో 11 వార్డులు, తిరుపతి కార్పొరేషన్‌లో 18 వార్డులు, రాజంపేట మున్సిపాలిటీలో 11 వార్డులు, మైదుకూరు మున్సిపాలిటీలో 32 వార్డులకు ఈ ప్రక్రియ వర్తించనుంది. ఈ షెడ్యూల్ విడుదలతో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

ఆర్గనైజ్డ్ క్రైమ్‌తో ఎన్నికలు ఆపేందుకు జగన్ అండ్ కో కుట్ర: టీడీపీ నేత వర్మ

-ఎన్నికలు ఆపడమే లక్ష్యంగా వైసీపీ హింసకు పాల్పడుతోందన్న వర్మ

-ఓటర్ల జాబితా సవరణతో దొంగ ఓట్లు బయటపడతాయని భయపడుతున్నారని విమర్శలు

-రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లోనే హింస వెనుక కుట్ర అని ఆరోపణ

-హింసాత్మక ఘటనలపై ఈసీ కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



కదిలించే వార్త, అక్టోబర్ 22:

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతోనే జగన్ గుండెల్లో వణుకు మొదలైందని, ప్రజల తిరుగుబాటును చూసి ఓటమి భయంతో ఎన్నికలను ఏదో ఒక రకంగా ఆపేందుకు 'గొడ్డలి పార్టీ' కుట్రలు పన్నుతోందని టీడీపీ సీనియర్ నాయకుడు ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆర్గనైజ్డ్ క్రైమ్‌తో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే జగన్ అండ్ కో నైజమని ఆయన మండిపడ్డారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అడ్డుకోవడానికి వైసీపీ ముఠా విశ్వప్రయత్నాలు చేస్తోందని వర్మ ఆరోపించారు. దీని వెనుక ఉన్న కారణం స్పష్టమని, బూత్‌ల స్థాయిలో గతంలో చేసిన ట్యాంపరింగ్ బండారం బయటపడుతుందని, చనిపోయిన వారి పేర్లతో దొంగ ఓట్లు వేయించుకోవడం, రిగ్గింగ్ చేయడం ఇకపై సాధ్యం కాదనే భయంతోనే జగన్ రెడ్డి ఓటర్ల జాబితా ప్రక్షాళనను చూసి గిలగిలా కొట్టుకుంటున్నారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలు స్వయం సమృద్ధి సాధించకుండా, స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా, పంచాయతీలకు నిధులు రాకుండా అడ్డుకునేందుకు వైసీపీ నాయకులు కోర్టుల్లో ఏకంగా 59 కేసులు వేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. బడుగు, బలహీన వర్గాల రాజకీయ ఎదుగుదలను అణచివేయడమే వైకాపా నైజమని, బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారని ఆరోపించారు. చంద్రబాబు మాత్రం బీసీల పక్షపాతిగా నిలిచి, స్థానిక సంస్థల్లో 34 శాతానికి పైగా స్థానాలు కేటాయించి వారిని రాజకీయంగా ప్రోత్సహించారని తెలిపారు. దుగంటిందని, దీంతో ఉనికి కోల్పోతామనే భయంతో దాడులకు దిగుతూ వార్తల్లో నిలిచేందుకు తాపత్రయపడుతున్నారని వర్మ అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ హింస చెలరేగినా అది పక్కా ప్లాన్ ప్రకారం ఎన్నికలు ఆపేందుకు వైసీపీ పన్నుతున్న వ్యూహంలో భాగమేనని ప్రజలు గ్రహించాలన్నారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కేవలం రాయలసీమలోని 15 సమస్యాత్మక ప్రాంతాలు, ప్రకాశం, పల్నాడు ప్రాంతాల్లోనే హింసాత్మక ఘటనలు ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. ఒకవైపు ఆ పార్టీ నేత కోన రఘుపతి ఎన్నికల సంఘం ఏర్పాట్లను ప్రశంసిస్తుంటే, మరోవైపు జగన్ అనుచరులు ఎన్నికల వ్యవస్థపై విషం చిమ్ముతున్నారని దుయ్యబట్టారు. 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ చేసిన దుర్మార్గాలను ఎవరూ మరిచిపోలేదని, టీడీపీ అభ్యర్థులను భయపెట్టి వెయ్యికి పైగా నామినేషన్లను బలవంతంగా ఉపసంహరింపజేశారని వర్మ ఆరోపించారు. పుంగనూరు, తంబళ్లపల్లె, చంద్రగిరి, పులివెందుల, మాచర్ల వంటి మున్సిపాలిటీల్లో ప్రత్యర్థుల నామినేషన్ పత్రాలను చించివేసి బలవంతపు ఏకగ్రీవాలు చేసుకున్నారని, పిఠాపురంలో నడిరోడ్డుపై బ్యాలెట్ బాక్సులను ఎత్తుకెళ్లి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ముగ్గురికి మాత్రమే అనుమతి ఉంటే, ఏకంగా 500 మంది గూండాలను వెంటేసుకుని వచ్చి ప్రజలపై, పోలీసులపై దాడులు చేశారని మండిపడ్డారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లెలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి సోదరుడు స్వయంగా గూండాయిజం చేయడం, విధుల్లో ఉన్న పోలీసులపై మాజీ మంత్రి రోజా దురుసుగా ప్రవర్తించడం వారి ఫ్యాక్షన్ బుద్ధికి నిదర్శనమన్నారు. ఇలాంటి గూండా సంస్కృతిని ప్రజలు సహించబోరని, జగన్ రెడ్డి కుట్రలను తిప్పికొడతారని స్పష్టం చేశారు. అశాంతిని సృష్టించే వైసీపీ మూకలపై ఎన్నికల సంఘం, పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్యం గెలవడం ఖాయమని వర్మ ధీమా వ్యక్తం చేశారు.

తంబళ్లపల్లెలో జనసేన కార్యాలయంపై వైసీపీ దాడి అత్యంత హేయం: నాదెండ్ల మనోహర్


-అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లెలో జనసేన కార్యాలయంపై దాడి

-స్థానిక ఎన్నికల నామినేషన్ల వేళ వైసీపీ గూండాల పనేనని ఆరోపణ

-గెలవలేమనే వైసీపీ హింసకు పాల్పడుతోందన్న నాదెండ్ల మనోహర్

-దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్

కదిలించే వార్త, అక్టోబర్ 22:



అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లెలో జనసేన పార్టీ కార్యాలయంపై వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డాయని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా ఈ దాడి జరగడం అత్యంత హేయమైన చర్య అని ఆయన అభివర్ణించారు. ఓటమి భయంతోనే వైసీపీ హింసకు పాల్పడుతోందని, రాష్ట్రంలో అశాంతి సృష్టించాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. తంబళ్లపల్లెలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు దాఖలు చేయడానికి వెళుతున్న జనసేన నాయకులు, కార్యకర్తలను వైసీపీ శ్రేణులు కవ్వించి దాడులకు తెగబడ్డాయని నాదెండ్ల మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని జనసేన కార్యాలయాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, కొన్ని వాహనాలను కూడా నాశనం చేశారని, అడ్డు వచ్చిన వారిపై మారణాయుధాలతో దాడి చేశారని ఆయన ఆరోపించారు. "రాష్ట్రంలో అలజడులు, గొడవలు సృష్టించి స్థానిక సంస్థల ఎన్నికలను నిలిపివేయాలనే దురుద్దేశంతోనే వైసీపీ ఈ దుశ్చర్యలకు పాల్పడుతోంది. ఎన్నికల్లో గెలవలేమని స్పష్టంగా అర్థం కావడంతోనే హింస మార్గాన్ని ఎంచుకుంది" అని మనోహర్ విమర్శించారు. జనసేన ఇలాంటి గూండా చర్యలను చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. ఈ ఘటనను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తీవ్రంగా పరిగణించి, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు. పోలీసు యంత్రాంగం కూడా వెంటనే స్పందించి దాడికి పాల్పడిన వారిని, వారి వెనుక ఉన్న సూత్రధారులను అరెస్టు చేయాలని కోరారు. ప్రజాస్వామ్యవాదులందరూ వైసీపీ చేస్తున్న ఈ అరాచక చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

చెన్నేకొత్తపల్లిలో టీడీపీ నేతలపై సీఐ, ఎస్ఐ దాడి





-ఉదయం 7గంటలకే నామినేషన్ కేంద్రాల్లోకి వైసీపీ నేతలకు అనుమతి

-హోంగార్డ్ బంధువు నామినేషన్ వేస్తున్న సమయంలో టీడీపీ నేతలపై దాడి

-ఆందోళనకు సిద్ధమైన టీడీపీ నేతలు.. అక్కడికి చేరుకున్న పరిటాల సునీత, ఎంఎన్ రాజు

-ఎస్పీతో మాట్లాడిన ఎమ్మెల్యే సునీత, ఎంఎస్ రాజు

-సీఐ, హోంగార్డులపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 22:

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో చెన్నేకొత్తపల్లి ఇన్‌ఛార్జి సీఐ ఇస్మాయిల్, ఎస్ఐ సత్యనారాయణ అత్యుత్సాహం ప్రదర్శించారు. నామినేషన్ కేంద్రాలకు దూరంగా ఉన్న టీడీపీ నేతలపై విచక్షణారహితంగా లాఠీలతో దాడి చేశారు. అదే సీఐ, ఎస్ఐ ఉదయం 7గంటలకే నామినేషన్ కేంద్రాల్లోకి వైసీపీ నేతలను అనుమతించడంతో పాటు వారితో కరచాలనం చేస్తూ చనువుగా ప్రవర్తించారు. మరోవైపు పుట్టవర్తిలో పని చేస్తున్న న్యామద్దల గ్రామానికి చెందిన హోంగార్డ్ నాగేంద్ర బంధువు నామినేషన్ వేసేందుకు రాగా ఆ సమయంలో టీడీపీ నేతలు అక్కడ ఉండకుండా చెదరగొట్టే ప్రయత్నం చేశారు. వారు తమ పార్టీ నాయకుల నామినేషన్ కు వచ్చామని చెబుతున్నా వినకుండా విచక్షణారహితంగా లాఠీలతో చితకబాదారు. అక్కడున్న యాచకులపై సైతం ఇలానే దాడి చేశారు. దీంతో ఆగ్రహించిన టీడీపీ నేతలు ఆందోళనకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎంఎన్ రాజు అక్కడికి చేరుకున్నారు. టీడీపీ నేతలతో మాట్లాడగా.. సీఐ, ఎస్ఐ వ్యవహించిన తీరు గురించి వివరించారు. దీంతో ఎమ్మెల్యే సునీత నేరుగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఫోన్ చేశారు. తమ పార్టీ నాయకులు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా ప్రశాంతంగా ఉన్న చోట ఇలా సీఐ, ఎస్ఐ దాడి చేశారని ఫిర్యాదు చేశారు. ఎస్పీ సతీష్ కుమార్ దీనిపై స్పందిస్తూ.. సీఐ, హోంగార్డుల మీద చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో టీడీపీ నేతలు శాంతించారు. వైసీపీ నాయకులు నామినేషన్ వేయడంలో తమకు ఎలాంటి ఇబ్బంది లేదని.. స్వేచ్ఛగా వేసుకోవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కానీ ప్రశాంతంగా ఉన్న చోట టీడీపీ నేతలపై పోలీసులు వారి స్వప్రయోజనాల కోసం దాడులు చేయడం ఏంటని నిలదీశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే.. ఎన్నికల కమిషన్ కు కూడా ఫిర్యాదు చేస్తామని ఆమె స్పష్టం చేశారు...

అనంతలో కూటమి శంఖారావం.. ఎన్నికల సమరానికి పకడ్బందీ వ్యూహం

















-అర్బన్ టీడీపీ కార్యాలయంలో కూటమి పార్టీల సమన్వయ సమావేశం

-మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి అధ్వర్యంలో క్యాడర్ కు దిశానిర్దేశం

-ఇక్కడ ఎన్డీఏ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమన్న మంత్రి సత్యకుమార్

-మేయర్, 62స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

-సమిష్టిగా పనిచేసి అన్ని స్థానాల్లో విజయకేతనం ఎగురవేస్తాం.. అజేష్ యాదవ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 22 :

అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల సమరానికి కూటమి పార్టీలు పకడ్బందీ వ్యూహంతో సమరశంఖం పూరించాయి. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అఖండ విజయమే లక్ష్యంగా నగరంలోని అర్బన్ టీడీపీ కార్యాలయంలో కూటమి పార్టీల (టీడీపీ, జనసేన, బీజేపీ) ముఖ్య నేతలు, కార్పొరేటర్ అభ్యర్థుల వ్యూహాత్మక సమన్వయ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్, స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సంయుక్త అధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కావు రామచంద్రారెడ్డి, మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్‌తో పాటు 62 వార్డుల కార్పొరేటర్ అభ్యర్థులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

-నగరాభివృద్ధిపై కూటమికి స్పష్టమైన ప్రణాళిక ఉంది: మంత్రి సత్యకుమార్

ఈ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. అనంతపురం నగర అభివృద్ధిపై ఎన్డీఏ కూటమికి ఒక స్పష్టమైన ప్రణాళిక ఉందని స్పష్టం చేశారు. 2014-19 మధ్య జరిగిన ప్రగతిని, ఆ తర్వాత 2019-24 వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన అవినీతి, అరాచకాలను ప్రజలు గమనించారని గుర్తు చేశారు. నగరానికి పెద్ద సమస్యగా మారిన డంపింగ్ యార్డ్‌లో ఇప్పటికే 75 శాతం చెత్తను విజయవంతంగా క్లియర్ చేశామని, త్వరలోనే అక్కడ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, ఆధునిక పార్కును తీసుకొస్తామని హామీ ఇచ్చారు. పట్టణాల అభివృద్ధి కోసం కేంద్రం రూ.4.5 లక్షల కోట్లు కేటాయించిందని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూ.30 వేల కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లను మార్చేవేశారన్నారు. అలాగే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష కోట్లతో ఇక్కడ హార్టికల్చర్ హబ్ తీసుకురానున్నారని వెల్లడించారు. కేంద్రం, రాష్ట్రంతో పాటు స్థానికంగానూ ఎన్డీఏ ప్రతినిధి ఉంటేనే నిధులు తీసుకురావడం సాధ్యమవుతుందని, వైఎస్సార్‌సీపీకి వేసే ఓటు పూర్తిగా వృథా అవుతుందన్నారు. ప్రజలు అభివృద్ధి వైపే నిలబడాలని పిలుపునిచ్చారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పులను వక్రీకరిస్తూ జగన్ మోహన్ రెడ్డి అనత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి ధ్వజమెత్తారు.

-అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి: ఎమ్మెల్యే దగ్గుపాటి

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు సీట్ల సర్దుబాటు కోసం సమిష్టిగా చర్చించుకున్నామని, ఇకపై క్షేత్రస్థాయిలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోవాలని పిలుపునిచ్చారు. గత రెండేళ్ల కాలంలోనే అనంతపురంలో రూ.1300 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, రూ.300 కోట్లతో మౌలిక వసతులు కల్పించామన్నారు. ఈ అభివృద్ధి కొనసాగాలంటే మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్‌ను, అలాగే 62 వార్డుల కూటమి కార్పొరేటర్లను భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. 62 డివిజన్ల అభ్యర్థులకు, క్లస్టర్ ఇంచార్జ్‌లకు ఎన్నికల వ్యూహాలు, పోలింగ్ మేనేజ్‌మెంట్‌పై ఆయన స్పష్టమైన మార్గదర్శకాలు చేశారు.

-సమిష్టి కృషితో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటాం..అజేష్ యాదవ్

కూటమి మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కూటమి అగ్రనేతలకు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్‌సీపీకి ఓటు వేస్తే నగరం మళ్లీ వెనుకబాటుకు గురవుతుందని, ఎన్డీఏ ప్రభుత్వంతోనే అనంతపురం కార్పొరేషన్ నగర్వంగా నిలబడుతుందని ధీమా వ్యక్తం చేశారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కష్టపడి అన్ని స్థానాల్లో క్లీన్ స్వీప్ చేస్తామని, అనంతపురం మేయర్ పీఠాన్ని ఎన్డీఏ కూటమికి బహుమతిగా ఇస్తామని స్పష్టం చేశారు. సమావేశానికి హాజరైన కార్పొరేటర్ అభ్యర్థులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు అందరూ అజేష్ యాదవ్‌ను అఖండ మెజారిటీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాత ఒప్పందాలను వేగవంతం చేయాలి: సీఎం చంద్రబాబు

-సీఎం చంద్రబాబు అధ్యక్షతన 22వ ఎస్ఐపీబీ సమావేశం

-గత ఒప్పందాలను ఉత్పత్తి దశకు తేవాలని సీఎం ఆదేశం

-రాష్ట్రంలో సెమీకండక్టర్ల తయారీ ఎకోసిస్టమ్‌పై దృష్టి

-714 ఒప్పందాల్లో 519 ప్రాజెక్టులు ప్రారంభమైనట్లు వెల్లడి

-పోర్టులు, ఎయిర్‌పోర్టుల అనుసంధానంపై సీఎం దిశానిర్దేశం

కదిలించే వార్త, అక్టోబర్ 22 :



రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) 22వ సమావేశం జరిగింది. గతంలో కుదిరిన ఒప్పందాలను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా, వాటిని పెట్టుబడులుగా మార్చి ఉత్పత్తి ప్రారంభించడంపై దృష్టి సారించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, పీ నారాయణ, కందుల దుర్గేశ్ వర్చువల్ పద్ధతిలో హాజరయ్యారు. వరిశ్రమలు, ఇంధనం, పర్యాటకం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి కీలక రంగాల్లో వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలపై బోర్డు చర్చించింది. గత ప్రభుత్వ హయాంలో కుదుర్చుకున్న 714 ఒప్పందాలకు గాను, 519 ప్రాజెక్టులకు సంబంధించి కార్యాచరణ మొదలైందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ల తయారీకి అవసరమైన ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. దీంతో పాటు పోర్టులు, విమానాశ్రయాలు, రోడ్లు, రైల్వే కనెక్టివిటీని మెరుగుపరచడం ద్వారా రాష్ట్రంలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాలను అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. కొత్త పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేయాలని స్పష్టం చేశారు.

నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు 9 ఎంపీటీసీ స్థానాలకు దాఖలు



సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 22:

సింహాద్రిపురం మండల పరిధిలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు ఊపందుకుంది. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మొత్తం 9 ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాలన్న వెల్లడించారు.?సింహాద్రిపురం 1 (టీడీపీ)?బిదినంచెర్ల 1,(టీడీపీ) కోరంగుంటపల్లి 3 (టీడీపీ) గురజాల 1 (స్వతంత్ర) బలవనూరు 2 (టీడీపీ – 1, వైసీపీ – 1)లోమడ 1 (టీడీపీ)నామినేషన్ల పత్రాలు సమర్పించారు.?ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ పకడ్బందీగా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు అనురాధ,శ్రీనివాస్‌రెడ్డితో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

తొండూరు మండలంలో నామినేషన్కు అడ్డంకులు

-మొబైల్ ద్వారా స్టేట్ ఎలక్షన్ కమిషన్ కి ఫిర్యాదు
-వెనక్కి తగ్గని వైసీపీ శ్రేణులు
తొండూరు కదిలించే వార్త అక్టోబర్ 22



తొండూరు గ్రామంలో స్థానిక సంస్థలకు సంబంధించి గురువారం నామినేషన్ ప్రక్రియకు బయలుదేరిన వైకాపాశ్రేణులకు పోలీసులు మరియు టిడిపి శ్రేణులు అడ్డంకులు సృష్టించిన పరిస్థితులు ఎదుర్కొన్నారు. తొండూరు మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులను నామినేషన్ వేయకుండా పోలీసులు, టిడిపి నాయకులు రాళ్లతో, కర్రలతో, బీరు సీసాలతో దాడి దాడి చేసేందుకు సిద్ధంగా ఉన్న పరిస్థితులను పసిగట్టిన వైకాపా సైన్యం ఎలక్షన్ కమిషనర్ కి ఎంపీటీసీ అభ్యర్థులు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేస్తూ అభ్యర్థులకు పోలీస్ ప్రొటెక్షన్ ఏర్పాటు చేస్తే నామినేషన్ వేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఎలక్షన్ కమిషనర్ కు ఫోన్ ద్వారా శ్రీ ఎంపీటీసీ అభ్యర్థులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ అభ్యర్థులు మాట్లాడుతూ నామినేషన్ వేయడం ప్రతి అర్హుడైన అభ్యర్థికి ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు. ఆ హక్కును గౌరవిస్తూ, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని అభ్యర్థించారు. తొండూరు మండల ఎంపీటీసీ నామినేషన్లను వెళుతున్న మహిళలను అడ్డుకుంటున్న పోలీసులపై మహిళలు మండిపడుతూ అక్కడున్న టిడిపి వాళ్లను కట్టెలు కర్రలు తీసుకున్న గుండాల లాగా అరుస్తున్న టిడిపి వాళ్ళని అరెస్టు చేయాలని మహిళలను కాదని పరిస్థితులను ప్రతిఘటిస్తూ ముందుకు వెళ్లే ప్రయత్నం చేశారు.

చిన్నకూడల ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థిగా లోమడ స్నేహ నామినేషన్



లింగాల, కదిలించే వార్త అక్టోబర్ 22

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా లింగాల మండలం చిన్నకూడల ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అభ్యర్థిగా లోమడ స్నేహ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం నాడు లింగాలలోని ఎంపీడీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి ఆమె తన నామినేషన్ పత్రాలను అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలోని గ్రామాభివృద్ధి సంక్షేమం జరుగుతుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మండలాభివృద్ధికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పవన్ రాజీనామా అంటూ ఫేక్ న్యూస్: సైబర్ చర్యల హెచ్చరికతో క్షమాపణ చెప్పిన వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ టూ వాట్సాప్‌లో తప్పుడు ప్రచారం

-చర్యల భయంతో బహిరంగ క్షమాపణ చెప్పిన వాట్సాప్ గ్రూప్ అడ్మిన్
-సోషల్ మీడియాలో చూసి, నిర్ధారించుకోకుండా షేర్ చేశానని వెల్లడి
కదిలించే వార్త అక్టోబర్ 22



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన పదవికి రాజీనామా చేస్తున్నారంటూ వాట్సాప్‌లో తప్పుడు సమాచారాన్ని సర్క్యులేట్ చేసిన ఓ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ క్షమాపణలు చెప్పారు. ఈ ఫేక్ న్యూస్‌ను తీవ్రంగా పరిగణించిన ఉప ముఖ్యమంత్రి కార్యాలయం సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించడంతో, సదరు అడ్మిన్ వెనక్కి తగ్గారు. సోషల్ మీడియాలో వచ్చిన ఒక పోస్ట్ చూసి, నిజానిజాలు నిర్ధారించుకోకుండా “పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా” అని గ్రూప్‌లో షేర్ చేసినట్లు అడ్మిన్ తన వివరణలో తెలిపారు. ఇది ఎలాంటి దురుద్దేశంతో జరగలేదని, పొరపాటున జరిగిందని పేర్కొన్నారు. ఈ ఘటనపై పవన్ కల్యాణ్‌కు, జనసేన నాయకులకు, కార్యకర్తలకు, గ్రూప్ సభ్యులకు మనస్ఫూర్తిగా క్షమాపణ చెబుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో పూర్తి వివరాలు తెలుసుకున్నాకే పోస్టులు షేర్ చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు, పవన్ రాజీనామా చేస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంపై డిప్యూటీ సీఎం కార్యాలయం తీవ్రంగా స్పందించింది. “డిప్యూటీ సీఎంఓ, ఆంధ్రప్రదేశ్” పేరుతో నడుస్తున్న ఫేక్ వాట్సాప్ ఛానెల్‌పై, ఇతర తప్పుడు ప్రచారాలపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసి, ఎఫ్ఐఆర్ నమోదు చేయిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ కార్యాలయం పేరును దుర్వినియోగం చేస్తూ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ అధికారిక హెచ్చరికల నేపథ్యంలోనే వాట్సాప్ అడ్మిన్ క్షమాపణ చెప్పినట్లు స్పష్టమవుతోంది.

తెదేపా విజయం అభివృద్ధికి అభయం

-పురవీధులలో తెదేపా ఎన్నికల ప్రచారం
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 22

పులివెందుల మున్సిపాలిటీలో తెదేపా విజయం అభివృద్ధికి అభయమని పులివెందుల మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి తూగుట్ల గీతా కుమారి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలోని నగరిగుట్ట ప్రాంతంలో తెదేపా నేతలు నల్లగారి భాస్కర్ రెడ్డి, నల్లగారి అనురాధ, తుగుట్ల గీత కుమారి శ్రేణుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించి తమ అమూల్యమైన ఓటును తెలుగుదేశం పార్టీ తరుపున చైర్మెన్ అభ్యర్థి తుగూట్ల గీత కుమారికి వేసి వేయించి గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థించారు. దశాబ్దాల కాలంగా కుటుంబ పాలనలో పులివెందుల అభివృద్ధి అంతంత మాత్రం గానే నడిచిందని





ఒకసారి తెలుగుదేశం పార్టీకి అవకాశం కల్పిస్తే భావితరాలను గుర్తించేలా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా శ్రేణులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధే మన ప్రధాన లక్ష్యం. ప్రజా సమస్యలకు కృషి చేస్తా

-విజయమే లక్ష్యం- ప్రజల ఆశీస్సులతో టిడిపి అభ్యర్థులను గెలిపించండి
-టీడీపీ చైర్మన్ అభ్యర్థి తుగుట్ల గీతాకుమారికి మద్దతుగా ఇంటింటి ప్రచారం
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 22:

పులివెందుల పట్టణ అభివృద్ధే మన ప్రధాన లక్ష్యంగా ప్రజల సమస్యలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ కృషి చేస్తానని టిడిపి అభ్యర్థులను గెలిపించాలని ప్రతి ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీడీపీ తుగుట్ల మధు అభ్యర్థించారు .ఈ కార్యక్రమాల్లో భాగంగా గ గురువారం పులివెందుల వట్టణంలోని నగరిగుట్ట ప్రాంతంలో గల వార్డుల్లో కూటమి నాయకులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.?ఈ ప్రచారంలో టీడీపీ చైర్మన్ అభ్యర్థి తుగుట్ల గీతాకుమారితో పాటు నల్లగారి భాస్కర్ రెడ్డి, నల్లగారి అనురాధ వారి కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు. నగరిగుట్ట వరిధిలోని నాలుగు వార్డుల్లో వారు గడవ గడవకూ తిరుగుతూ ఓటర్లను నేరుగా కలిశారు. సైకిల్ గుర్తుపై తమ అమూల్యమైన





ఓటు వేసి, వేయించి,తెలుగుదేశం పార్టీ చైర్మన్ అభ్యర్థి తుగుట్ల గీతాకుమారిని భారీ మెజారిటీతో గెలిపించాలని స్థానికులను అభ్యర్థించారు. ?కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న అభివృద్ధి పనులు,ప్రజా సంక్షేమ పథకాలను నాయకులు ప్రజలకు వివరించారు.స్థానికంగా నెలకొన్న తాగునీటి ఎద్దడి, డ్రైనేజీ వ్యవస్థ,అంతర్గత రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే మున్సిపాలిటీలో కూటమి పాలన రావాలని పేర్కొన్నారు.వార్డుల సర్వతోముఖాభివృద్ధి కూటమి అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.?ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు అభ్యర్థులతో పాటు నియోజకవర్గ,పట్టణ స్థాయి టీడీపీ, జనసేన, బీజేపీనాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఖ

వ్యవసాయ కళాశాల జాతీయ సేవ పథకం ప్రత్యేక శిబిరం

పులివెందుల, కదిలించే వార్త అక్టోబర్ 22

వ్యవసాయ కళాశాల, పులివెందుల తుది సంపత్సరం విద్యార్థుల ఆధ్వర్యంలో పులివెందుల మండలం యర్రిపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం గురువారం ఏర్పాటు చేశారు. వ్యవసాయ కళాశాల, పులివెందుల అసోసియేట్ డీన్ డా. బి. సహదేవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో కలిసి పనిచేస్తూ వారి సమస్యలను అర్థం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, వివిధ పంటల్లో పాటించాల్సిన ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శాస్త్రీయ యాజమాన్య పద్ధతుల





గురించి డా. బి. సహదేవ రెడ్డి గ్రామస్థులకు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించారు. రైతులు శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించడం ద్వారా పంట దిగుబడులు, నాణ్యత మరియు ఆదాయాన్ని మెరుగుపరచుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డా. ప్రసన్న రాజేష్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. రవి బాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సి. ప్రత్యూష, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. నారాయణ స్వామి పాల్గొని విద్యార్థులకు, గ్రామస్థులకు పలు అంశాలపై మార్గదర్శనం చేశారు.

అవకాశాన్ని ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

-ప్రచారంలో దూకుడు పెంచిన టీడీపీ అభ్యర్థులు
-నగరిగుట్టలో కూటమి ముమ్మర ప్రచారం!
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 22

పులివెందుల మున్సిపాలిటీ వరిధిలోని నగరిగుట్ట ప్రాంతంలో గల నాలుగు వార్డుల్లో కూటమి నాయకులు,అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ, టిడిపి చైర్పర్సన్ అభ్యర్థి గీతా కుమారుని కౌన్సిలర్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో సైకిల్ గుర్తు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు,కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ స్థానిక ఓటర్లను నేరుగా కలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేవడుతున్న అభివృద్ధి,ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు





వివరించారు.స్థానికంగా నెలకొన్న తాగునీటి ఎద్దడి, డ్రైనేజీ,రోడ్ల తదితర సమస్యల పరిష్కారానికి కూటమి అభ్యర్థుల గెలుపు ఎంతో ఆవశ్యకమని పేర్కొంటూ వార్డుల అభివృద్ధి కోసం తమ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ?ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు అభ్యర్థులతో పాటు నియోజకవర్గ,పట్టణ స్థాయి టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు, మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

విజయవాడలో దారుణం: వాటర్ బాటిల్ దొంగిలించాడని కొట్టి చంపారు!

-విజయవాడలో తెలంగాణకు చెందిన వ్యక్తి దారుణ హత్య
-రూ. 20 వాటర్ బాటిల్ దొంగిలించాడన్న అనుమానంతో దాడి
-విద్యుత్ స్తంభానికి కట్టేసి కర్రలతో కొట్టిన నలుగురు దుండగులు
-దాదాపు రెండు గంటల పాటు కొనసాగిన కిరాతక దాడి
-సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు
కదిలించే వార్త అక్టోబర్ 22

విజయవాడ నగరంలో అత్యంత అమానవీయ ఘటన చోటుచేసుకుంది. కేవలం రూ. 20 విలువైన వాటర్ బాటిల్ దొంగిలించాడన్న నెపంతో తెలంగాణకు చెందిన ఒక వ్యక్తిని నలుగురు వ్యక్తులు అత్యంత కిరాతకంగా కొట్టి హతమార్చారు. పటమట పోలీస్ స్టేషన్ వరిధిలో అక్టోబర్ 18న రాత్రి జరిగిన ఈ దారుణ ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఇప్పటికే నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, మృతుడిని తెలంగాణలోని నల్గొండ జిల్లాకు చెందిన సాయికుమార్ (33)గా గుర్తించారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. యాదాద్రి – భువనగిరి జిల్లాలోని ఒక ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో గత ఆరు నెలలుగా పనిచేస్తున్న సాయికుమార్, పని నిమిత్తం విశాఖపట్నం వెళుతున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరాడు. అక్టోబర్ 18న తాను విజయవాడలో ఉన్నట్లు భార్యకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. అదే రోజు రాత్రి పటమట డొంక రోడ్డులోని ఒక పాన్ షాపు వద్ద సాయికుమార్ వాటర్ బాటిల్ దొంగిలించేందుకు ప్రయత్నించాడు. దీనిని గమనించిన ఓ పాల వ్యాన్ డ్రైవర్, పాన్ షాపులో పనిచేసే రవిశంకర్‌ను అప్రమత్తం చేశాడు. దీంతో ఆగ్రహానికి లోనైన రవిశంకర్, సాయికుమార్‌ను బయటకు లాగి విచక్షణారహితంగా దాడి చేయడం ప్రారంభించాడు. సమీపంలోని మద్యం దుకాణంలో పనిచేసే అయ్యప్ప కూడా ఇందుకు తోడయ్యాడు. వీరిద్దరూ కలిసి సాయికుమార్ చేతులను వెనక్కి విరిచి కట్టేసి, సమీపంలోని విద్యుత్ స్తంభానికి కట్టేసి కర్రలతో దాడి చేశారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ దాడిలో అనంతరం పోతన్‌శెట్టి నవీన్, సాయి ప్రణీత్ అనే మరో ఇద్దరు వ్యక్తులు కూడా పాలుపంచుకున్నారు. సాయికుమార్ ప్రాణాల కోసం వేడుకున్నప్పటికీ నిందితులు ఏమాత్రం కనికరించలేదు. తీవ్ర గాయాలతో సాయికుమార్ స్పృహతప్పి పడిపోవడంతో



నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పటమట పోలీసులు తక్షణమే రంగంలోకి దిగి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పవన్ కిషోర్ నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు. ఘటనా స్థలంలో లభించిన సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దాడికి పాల్పడిన నలుగురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 103(1) కింద హత్య కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

ఫిబ్రవరి 24 నుంచి ఏపీలో ఇంటర్ పరీక్షలు.. షెడ్యూల్ విడుదల

-ఫిబ్రవరి 24 నుంచి మార్చి 16 వరకు థియరీ పరీక్షల నిర్వహణ
-ఫిబ్రవరి 24 నుంచి ఫస్టియర్, ఫిబ్రవరి 25 నుంచి సెకండియర్ పరీక్షలు
-ఫిబ్రవరి 1 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు
-ఇది తాత్కాలిక షెడ్యూల్ మాత్రమేనని బోర్డు వెల్లడి
-వండుగలు, సెలవులను బట్టి తుది షెడ్యూల్‌లో మార్పులకు అవకాశం
కదిలించే వార్త అక్టోబర్ 22

ఆంధ్రప్రదేశ్‌లో 2027 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు థియరీ, ప్రాక్టికల్ పరీక్షల తేదీలను ఇంటర్ బోర్డు ప్రకటించింది. థియరీ పరీక్షలు 2027 ఫిబ్రవరి 24 నుంచి మార్చి 16 వరకు జరగనున్నాయి. వివరాల్లోకి వెళితే, ఇంటర్ ఫస్టియర్ (జూనియర్ ఇంటర్) పరీక్షలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి జరగనుండగా, సెకండియర్ (సీనియర్ ఇంటర్) పరీక్షలు మరుసటి రోజు, అనగా ఫిబ్రవరి 25న మొదలవుతాయి. ప్రతీరోజూ ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. థియరీ పరీక్షలకు ముందే ప్రాక్టికల్స్ పూర్తి కానున్నాయి. జనరల్ కోర్సుల విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుపుతారు. ఇక ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుంచి 15వ తేదీ వరకు ప్రాక్టికల్స్ ఉంటాయి. ఈ పరీక్షలను ఆదివారాలతో సహా ప్రతీరోజూ రెండు సెషన్లలో (ఉదయం 9 గంటల నుంచి 12 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 వరకు) నిర్వహిస్తామని బోర్డు స్పష్టం చేసింది. అయితే, ప్రస్తుతం విడుదల చేసిన ఈ షెడ్యూల్ తాత్కాలికమైనదని (ప్రొవిజనల్) అధికారులు తెలిపారు. ప్రభుత్వ సెలవులు, పండుగల తేదీలను పరిగణనలోకి తీసుకుని తుది షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేసే అవకాశం ఉందని వారు



సూచించారు. విద్యార్థులు ఈ తాత్కాలిక షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకుని పరీక్షలకు సన్నద్ధం కావాలని నిపుణులు సూచిస్తున్నారు.

కాకినాడ జిల్లాలో రెండవ రోజు జెడ్పీటీసీ నామినేషన్ల వివరాలు:



గోపిశెట్టి పద్మ (వైఎస్సార్ సీపీ) - కాకినాడ రూరల్ మండలం.



నిడదవోలు సురేష్ రామకృష్ణ (వైఎస్సార్ సీపీ) సామర్లకోట మండలం(2సెట్లు).



పల్లా రాజ్యలక్ష్మి (వైఎస్సార్ సీపీ) పెద్దాపురం మండలం



కరెడ్ల స్వర్ణమాలతి గంగాభవాని (జనసేన), కాకినాడ రూరల్ మండలం.



లోవ కళ్యాణి పైలా (తెదేపా), రౌతులపూడి మండలం.



శ్రీరాములు ముసిరెడ్డి (తెదేపా), సామర్లకోట మండలం.



కొమ్ముారి అనంతలక్ష్మి (జనసేన), గొల్లప్రోలు మండలం.



సూర్యనారాయణ తోట (తెదేపా), కిర్లంపూడి మండలం.



ధరణాలకోట శ్రీను (కాంగ్రెస్), ప్రత్తిపాడు మండలం.



జీను మాణిక్యాలరావు (తెదేపా), జగ్గంపేట మండలం, 2 సెట్లు.



రావాడ అమ్మాజీ(తెదేపా), కోటనందూరు మండలం.



బొడ్డేటి అప్పారావు(ఇండిపెండెంట్), కిర్లంపూడి మండలం.



బొడ్డేటి అప్పారావు(ఇండిపెండెంట్), కిర్లంపూడి మండలం.



చిలకమర్తి వెంకటరమణ(వైఎస్సార్ సీపీ) ప్రత్తిపాడు మండలం.



చిలకమర్తి చరితశ్రీ(వైఎస్సార్ సీపీ) ప్రతిపాడు మండలం.

కాకినాడ జిల్లా, కదిలించే వార్త, అక్టోబర్ 22 :

1. గోపిశెట్టి పద్మ (వైఎస్సార్ సీపీ) - కాకినాడ రూరల్ మండలం. 2. నిడదవోలు సురేష్ రామకృష్ణ (వైఎస్సార్ సీపీ) సామర్లకోట మండలం(2సెట్లు). 3. పల్లా రాజ్యలక్ష్మి (వైఎస్సార్ సీపీ) పెద్దాపురం మండలం. 4. కరెడ్ల స్వర్ణమాలతి గంగాభవాని (జనసేన), కాకినాడ రూరల్ మండలం. 5. లోవ కళ్యాణి పైలా (తెదేపా), రౌతులపూడి మండలం. 6. కుటీ శేషారత్నం (జనసేన), కాజులూరు మండలం. 7. శ్రీరాములు ముసిరెడ్డి (తెదేపా), సామర్లకోట మండలం. 8. కొమ్ముారి అనంతలక్ష్మి (జనసేన), గొల్లప్రోలు మండలం. 9. సూర్యనారాయణ తోట (తెదేపా), కిర్లంపూడి మండలం. 10. లక్ష్మి వెంకట సురయమ్మ గుమ్మాడ (జనసేన), యు.కొత్తపల్లి మండలం. 11. తోట జగన్నాథం (తెదేపా), కిర్లంపూడి మండలం. 12. గుత్తుల వీర వెంకట సత్యనారాయణ (వైఎస్సార్ సీపీ), పెదపూడి మండలం. 13. గుత్తుల పుష్పవతి (వైఎస్సార్ సీపీ), పెదపూడి మండలం. 14. అంకాడి సుమిత్ర (వైఎస్సార్ సీపీ), తాళ్లరేవు మండలం. 15. కాదా శ్యామల (వైఎస్సార్ సీపీ), కరప మండలం. 16. ధరణాలకోట శ్రీను (కాంగ్రెస్), ప్రత్తిపాడు మండలం. 17. గుత్తుల శాంతి (వైఎస్సార్ సీపీ), కరప మండలం. 18. దోసర్లపూడి వెంకట రత్నకుమారి (కాంగ్రెస్), పెద్దాపురం మండలం. 19. జీను మాణిక్యాలరావు (తెదేపా), జగ్గంపేట మండలం, 2 సెట్లు. 20. రావాడ అమ్మాజీ(తెదేపా), కోటనందూరు మండలం. 21. బొడ్డేటి అప్పారావు (ఇండిపెండెంట్), కిర్లంపూడి మండలం. 22. గంటా జోగిరాజు(తెదేపా), కోటనందూరు మండలం. 23. మంగిన గనిలక్ష్మి(జనసేన), గండేపల్లి మండలం. 24. అంకాడి భాగ్యవతి(వైఎస్సార్ సీపీ), తాళ్ళరేవు మండలం. 25. యాదాల వరలక్ష్మి (తెదేపా), గొల్లప్రోలు మండలం. 26. యాదాల మంగ(తెదేపా), గొల్లప్రోలు మండలం. 27. నక్క సత్యవతి(కాంగ్రెస్), గండేవల్లి మండలం. 28. గంట చక్రరావు(వైఎస్సార్ సీపీ), తుని మండలం. 29. పల్లా సత్యవేణి(జనసేన) కాకినాడ రూరల్ మండలం. 30. చిలకమర్తి వెంకటరమణ (వైఎస్సార్ సీపీ) ప్రత్తిపాడు మండలం. 31. చిలకమర్తి చరితశ్రీ(వైఎస్సార్ సీపీ) ప్రతిపాడు మండలం. 32. తుమ్మల పద్మజాలక్ష్మి (భాజపా), పెద్దాపురం మండలం, 2 సీట్లు. 33. వంగలపూడి శ్రీనివాసరావు(వైఎస్సార్ సీపీ), తుని మండలం. 34. కన్నాబత్తుల నాగేశ్వరి (జనసేన), పిఠాపురం మండలం. 35. బులిపే విమల కుమారి (కాంగ్రెస్), పిఠాపురం మండలం. 36. బుద్ధ యతిరాజులు(కాంగ్రెస్), కిర్లంపూడి మండలం. 37. యాదగిరి మంగా(దళిత బహుజన పార్టీ), కోటనందూరు మండలం. 38. వంగలపూడి కాంతారావు(వైఎస్సార్ సీపీ), తుని మండలం. 39. పిల్లి అనంతలక్ష్మి(తెదేపా), కాకినాడ రూరల్ మండలం. 40. ముమ్మడి హరిరామకృష్ణ ప్రసాద్ (జనసేన), సామర్లకోట మండలం. 41. పచ్చిపాల వెంకట నాగగంగా దుర్గా ప్రవల్లిక(తెదేపా), పెద్దాపురం మండలం. 42. చంద్రమౌళి వెంకటరత్నం(కాంగ్రెస్), జగ్గంపేట మండలం. 43. వప్పల వీర వెంకట రమణ మూర్తి(వైఎస్సార్ సీపీ), తొండంగి మండలం, 2 సెట్లు. 44. పైయ్యల మోహన్ వెంకట సత్యవతి(ఇండిపెండెంట్) కాకినాడ రూరల్. 45. దొరబాబు గర్శింగి(వైఎస్సార్ సీపీ), కోటనందూరు మండలం. 46. ఇంటి వీరభద్ర రావు (కాంగ్రెస్), తొండంగి మండలం. 47. భీమన్న చక్రవతి శివాజీ గౌడు(భాజపా) పెదపూడి మండలం. 48. గర్శింగి శివ లక్ష్మి(వైఎస్సార్ సీపీ), కోటనందూరు మండలం. 49. బుర్రా దివ్య సునీత రాజ్ (జనసేన), కాకినాడ రూరల్. 50. జీను విజయలక్ష్మి (తెదేపా), జగ్గంపేట మండలం. 51. బుర్రా దివ్య సునీత రాజ్ (జనసేన),యు. కొత్తపల్లి మండలం.

మనం భారత రాజ్యాంగంలో ఉన్నామా, బ్రిటిష్ రాజ్యాంగంలో ఉన్నామా

-ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 22:

అనంతపురం మీడియా పాయింట్ నందు ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు మాట్లాడుతూ మనం భారత రాజ్యాంగంలో ఉన్నామా లేదా బ్రిటిష్ రాజ్యాంగంలో ఉన్నామా ఓటరు నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుపడుతున్న ప్రభుత్వం పెద్దలు అణగారిన కులాలను అడ్డుపెట్టుకుని వారి కుటుంబాలతో ఈ విధంగా గొడవలు ప్రేరేపిస్తూ ఈ భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో ఉంటూ ప్రజలు ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ఇలా చేయడం ఎంతవరకు విడ్డూరమని అదేవిధంగా ఇలాంటి చర్యలు మరలా జరగకుండా ఎలక్షన్ కమిషన్ మరియు న్యాయస్థానాలు రాష్ట్రపతి గవర్నర్ వీటిపై చర్యలు చేపట్టాలని స్వచ్ఛందంగా నామినేషన్లు వేసుకునే విధంగా భయభ్రాంతులకు గురికాకుండా ప్రజలు కూడా మీ కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని కేసుల్లో ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకటి వస్తూనే ఉంటాయి పోతూనే ఉంటాయి కానీ మీ కుటుంబాలను జీవితాంతం బాధపెట్టే విధంగా చూడకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు సాకే హరి ఆంజనేయులు తదితర నాయకులు పాల్గొన్నారు.



ఏపీలో పరిషత్ నామినేషన్ల వేళ రణరంగం.. పలుచోట్ల ఘర్షణలు, గాల్లోకి కాల్పులు

-ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్లు
-కడప జిల్లా నందలూరులో టీడీపీ వర్గాల మధ్య రాళ్లదాడి, గాల్లోకి కాల్పులు
-కనిగిరి, యర్రగొండపాలెంలో వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఘర్షణ
-శాంతిభద్రతల దృష్ట్యా కడపలో పలువురు వైసీపీ నేతల అరెస్ట్
-ఘర్షణల్లో వాహనాలకు నిప్పు, పలుచోట్ల పోలీసుల లాఠీఛార్జ్

కదిలించే వార్త, అక్టోబర్ 22

రాష్ట్రంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ హింసాత్మకంగా మారింది. గురువారం పలు జిల్లాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఘర్షణలు చోటుచేసుకోగా, మరికొన్ని చోట్ల అంతర్గత వర్గపోరు భగ్గుమంది. రాళ్ల దాడులు, వాహనాలకు నిప్పు పెట్టడం, గాల్లోకి కాల్పులు జరపడంతో పలు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వివరాల్లోకి వెళితే, కడప జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని నందలూరులో పరిస్థితి అదుపుతప్పింది. టీడీపీలోని రెండు వర్గాలు తమ అభ్యర్థులే నామినేషన్ వేయాలని పట్టుబట్టడంతో వివాదం చెలరేగింది. టీడీపీ అధికార ప్రతినిధి బాలసుబ్రమణ్యం, మరో నేత విజయసాగర్ వర్గీయుల మధ్య మొదలైన వాగ్వాదం తీవ్ర ఘర్షణకు, రాళ్ల దాడికి దారితీసింది. ఈ ఘటనలో ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. ఆగ్రహంతో ఓ కారుకు నిప్పు పెట్టారు. ఈ క్రమంలో బాలసుబ్రమణ్యం గాల్లోకి ఐదు రౌండ్లు కాల్పులు జరపడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు లాఠీఛార్జ్ చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. మరోవైపు, మార్కాపురం జిల్లా కనిగిరిలో నామినేషన్ల కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ఇద్దరినే అనుమతిస్తామని పోలీసులు స్పష్టం చేయడంతో వైసీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. పోలీసులతో వాగ్వాదానికి దిగి, వారిపై దాడికి యత్నించడంతో అక్కడ టెన్షన్ వాతావరణం ఏర్పడింది. యర్రగొండపాలెంలోనూ టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య తోపులాట జరగగా, పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ఇక కడప జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వైసీపీ అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ మంత్రి అంజాద్ బాషా, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి సహా పలువురు ముఖ్య నేతలను అరెస్ట్ చేసి అట్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్టేషన్‌కు చేరుకోవడంతో అక్కడ కూడా ఉద్రిక్తత నెలకొంది.



నాయనా.. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తాం..









- మేయర్ అభ్యర్థి రమేష్ ప్రచారంలో ఓటర్ల భరోసా

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 22 :

"నాయనా.. మేము ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తాం" అంటూ 9వ డివిజన్‌లో ఒక వృద్ధురాలు వైసీపీ మేయర్ అభ్యర్థి శ్రీ రమేష్ గౌడ్ కు తన మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా మేయర్ అభ్యర్థి సి.రమేష్, 9వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి రాధా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ప్రజలను కలిసిన అభ్యర్థులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నారు. మురుగునీటి సమస్యలు, రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం తదితర స్థానిక అవసరాలపై స్థానికులు అభ్యర్థి రమేష్‌కు వివరించారు. దీనికి స్పందిస్తూ.. మేయర్ అభ్యర్థి సి.రమేష్ మాట్లాడుతూ, "మీరు నమ్మకంతో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే, గెలిచిన వెంటనే డివిజన్‌లో నెలకొన్న సమస్యలకు ప్రాధాన్యతతో పరిష్కారం అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యలు తమకు ప్రధాన ప్రాధాన్యత అని, అభివృద్ధి మరియు సేవలపై దృష్టి సారిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా కార్యకర్తలు ఓటర్లను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ, మేయర్ అభ్యర్థి రమేష్, కార్పొరేటర్ అభ్యర్థి రాధా విజయం కోసం పూర్తి స్థాయి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ట్రేడ్ యూనియన్ నాయకుడు రాజశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, గోపాల్, లోకేష్ రెడ్డి, ముక్బాల్, జిలాన్, షామీర్, ఫరీద్, గౌస్ పీర్, సాధిక్, మోహన్, బుడాన్, సీపీఐ నాయకుడు గోల్డ్ బాషా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







వైయస్సార్ సీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ కు అడుగడుగునా అపూర్వ ఆదరణ...



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 22 :

అనంతపురం నగరంలోని 9వ డివిజన్ వైయస్సార్ సీపీ అభ్యర్థి రాధ తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ హారతి పట్టిన అక్కచెల్లెమ్మలు.. దీవించిన అవ్వతాతలు.. మా ఓటు మీకే అంటూ అభయాన్ని ఇచ్చిన 9వ డివిజన్ ప్రజలు...







నేను ఈ నగరంలో ఒక సామాన్యుడిని









- ట్రాఫిక్ సమస్య మనము ఇచ్చిన హామీలలో ఒకటి
-మనమే రోడ్డుకు అడ్డం పెడితే ఎలా?
- వైకాపా మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ సీరియస్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 22 :

శాంతి కాముకుడైన నగర వైకాపా మేయర్ అభ్యర్థికి కోపం వచ్చింది.... ఆ కోపం ఎవరి మీద కాదు, తన డ్రైవర్ మీదే... ఏ అంశంపై అనే వివరాల్లోకి వెళితే అనంతపురం వైకాపా మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది... గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డు పక్కన ఉన్న ఒక టీ కొట్టు వద్ద టీ తాగుతుండగా, తన డ్రైవర్ రోడ్డు మీదే వాహనం ఆపాడు... ప్రజలతో ముచ్చటిస్తూ రోడ్డుపైన నిలబెట్టిన తన వాహనాన్ని గమనించాడు... వెంటనే రేయ్, కారు పక్కన పెట్టు అంటూ రమేష్ బిగ్గరగా అరిచాడు... వాహనం దూరంలో నిలబెట్టి తన వద్దకు వచ్చిన డ్రైవర్ తో మేయర్ అభ్యర్థి రమేష్, మనమే రోడ్డుకు అడ్డంగా కారు నిలబడితే ఎలా?... ట్రాఫిక్ సమస్య పరిష్కారం మన ఎన్నికల హామీలలో ఒకటి, ఈ ఊరు వాళ్లమే.... మనం సామాన్యులం, జాగ్రత్తగా మసులుకోవాలి అంటూ ఆ డ్రైవర్ కు హితవచనాలు చెప్పాడు... దీంతో టీ స్టాల్ వద్ద ఉన్న జనం, మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ ప్రవర్తన తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు... అనంతరం పలు సమస్యలపై ప్రజలతో రమేష్ గౌడ్ ముచ్చటించారు.



నేను ఈ నగరంలో ఒక సామాన్యుడిని



-ట్రాఫిక్ సమస్య మనము ఇచ్చిన హామీలలో ఒకటి
-మనమే రోడ్డుకు అడ్డం పెడితే ఎలా?
-వైకాపా మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ సీరియస్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 22 :

శాంతి కాముకుడైన నగర వైకాపా మేయర్ అభ్యర్థికి కోపం వచ్చింది.... ఆ కోపం ఎవరి మీద కాదు, తన డ్రైవర్ మీదే... ఏ అంశంపై అనే వివరాల్లోకి వెళితే అనంతపురం వైకాపా మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది... గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డు పక్కన ఉన్న ఒక టీ కొట్టు వద్ద టీ తాగుతుండగా, తన డ్రైవర్ రోడ్డు మీదే వాహనం ఆపాడు... ప్రజలతో ముచ్చటిస్తూ రోడ్డుపైన నిలబెట్టిన తన వాహనాన్ని గమనించాడు... వెంటనే రేయ్, కారు పక్కన పెట్టు అంటూ రమేష్ బిగ్గరగా అరిచాడు... వాహనం దూరంలో నిలబెట్టి తన వద్దకు వచ్చిన డ్రైవర్ తో మేయర్ అభ్యర్థి రమేష్, మనమే రోడ్డుకు అడ్డంగా కారు నిలబడితే ఎలా?... ట్రాఫిక్ సమస్య పరిష్కారం మన ఎన్నికల హామీలలో ఒకటి, ఈ ఊరు వాళ్లమే.... మనం సామాన్యులం, జాగ్రత్తగా మసులుకోవాలి అంటూ ఆ డ్రైవర్ కు హితవచనాలు చెప్పాడు... దీంతో టీ స్టాల్ వద్ద ఉన్న జనం, మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ ప్రవర్తన తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు... అనంతరం పలు సమస్యలపై ప్రజలతో రమేష్ గౌడ్ ముచ్చటించారు..

రమేష్ గౌడ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటాం..





- దళిత సంఘాల నాయకులు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 22 :

బడుగు బలహీన వర్గాల అండగా నిలిచే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ర్థి రమేష్ గౌడ్ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని దళిత సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ జన సంఘం దాసుగానపల్లి కుల్లాయప్ప, గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున నాయక్, బి కే ఎస్ ఆనంద్, ఎస్సీ జన సంఘం స్టూడెంట్ వింగ్ మేకల రమేష్, జై భీమ్ పార్టీ సురేష్, అశోక్ కుమార్ లు మాట్లాడుతూ.. రమేష్ గౌడ్ కరోనా సమయంలో నగరంలో అనేక మందికి సాయం అందించిన ఘనత రమేష్ గౌడ్ కి దక్కుతుందని, అలాంటి వ్యక్తిని అనంతపురం నగర మేయర్ అభ్యర్థిగా గెలిపించుకోవడం మనందరిపై బాధ్యత ఉందని తెలియజేశారు. మేయర్ అభ్యర్థితో పాటు 62 డివిజన్ల వైసీపీ అభ్యర్థులను కూడా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు చాలా సంతోషంగా ఉన్నారని, నగరంలో బీసీ కులాలలో చాలామంది ఉన్నప్పటికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుర్తించి రమేష్ గౌడ్ ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించడం అభినందనీయమన్నారు. యువత ముందుకు వచ్చి రమేష్ కు అండగా నిలవాలని తెలియజేశారు. రమేష్ గౌడ్ కు ప్రజా సమస్యలపై అవగాహన ఉందని, మేయర్ పీఠంపై రమేష్ గౌడ్ ను కూర్చోబెడితే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. అనంతపురం నగరానికి మేయర్గా రమేష్ గౌడ్ అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం దళిత సంఘాల నాయకులు రమేష్ గౌడ్ కు సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

దర్గాలో ప్రత్యేక దువా













- వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 22 :

అనంతపురం నగరంలోని పాతూరు శ్రీ సయ్యాదా మాసుమా బీబీ సాహెబ్ దర్గాలో ముస్లిం మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక దువా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ పాల్గొన్నారు.అభ్యర్థి సిలర్ భాషాతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. వారు డివిజన్లోని ఇళ్లను సందర్శించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. నగర అభివృద్ధికి వైసీపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ముస్లిం మైనారిటీ నాయకులు రమేష్ గౌడ్ నాయకత్వానికి మద్దతు తెలిపి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలను ఒప్పించడంలో చురుకుగా పాల్గొంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ వసీం, వైసీపీ నాయకులు ఏకేఎన్ ఫయాజ్, రిజ్వాన్, ఏడీసీసీ మాజీ బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, 13వ డివిజన్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710